RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా నిజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ పత్రిక 18వ వసంతంలోకి

KARIMNAGAR VOLUME:17 ISSUE:357 FRIDAY ,APRIL ,24,2026 PAGES:20 COST: 5 /-

కరీంనగర్ సంపుటి :17 సంచిక :357 శుక్రవారం , ఏప్రిల్ 24, 2026, పేజీలు -20 వెల :5/-

CIRCULATED BY : ADILABAD, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULAMBA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOOBNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRCILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## ఎల్బీనగర్ నుండి హయత్ నగర్ వరకు కారిడార్



తెలంగాణ పత్రిక ప్రతినిధి

ఎల్బీనగర్ నుండి హయత్ నగర్ ఆల్ ఇండియా రేడియో స్టేషన్ వరకు నిర్మించతల పెట్టిన 7.1 కి.మీ డబుల్ డెక్కర్ ఎలివేటెడ్ కారిడార్ పురోగతిపై రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి గురువారం డా.బి.ఆర్ అంబేద్కర్ రాష్ట్ర సెక్రటేరియట్ లో ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. సుదీర్ఘంగా సుమారు 4గంటల పాటు జరిగిన ఈ సమీక్ష సమావేశంలో ముఖ్య మంత్రి ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీనివాస రాజు, ఆర్ అండ్ బి స్పెషల్ సిఎస్ వికాస్ రాజ్, రీజినల్ ఆఫీసర్ కృష్ణ ప్రసాద్,చీఫ్ ప్రాజెక్ట్ మేనేజర్ ఆనంద మోహన్,ఆర్ అండ్ బి సి.ఈ ధర్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం నిత్యం యాక్సిడెంట్స్ జరిగే ఈ ప్రాంతంలో డబుల్ - మిగతా2లో

## కార్మికులు తొందరపాటు నిర్ణయాలు తీసుకోవద్దు

## ఆర్టీసీ సమ్మె పై కేబినేట్ భేటీలో ప్రస్తావన






తెలంగాణ పత్రిక ప్రతినిధి

ఆర్టీసీ కార్మికులు తొందరపాటు నిర్ణయాలు తీసుకోవద్దని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఈమేరకు ఆయన కేబినెట్ భేటీలో మాట్లాడారు. ప్రాణాలు తీసుకోవడం వల్ల సమస్య పరిష్కారం కాదన్నారు. సమస్యలు పరిష్కరించేందుకు తాము చిత్తశుద్ధితో ఉన్నామని.. ఈ అంశంపై ప్రభుత్వం దృష్టి సారించిందని తెలిపారు. శుక్రవారం కార్మిక సంఘాలతో చర్చించాలని మంత్రులకు సీఎం సూచించారు. ఈక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో మంత్రులు.. కార్మిక సంఘాలతో సమావేశం కానున్నారు. - మిగతా2లో

## ఆర్టీసీ కార్మికుల పై కక్షసాధింపు ధోరణి

తెలంగాణ పత్రిక ప్రతినిధి

ఆర్టీసీ సంస్థను ప్రైవేట్ పరం చేసే దిశగా కుట్రలు చేస్తున్నదని మాజీమంత్రి శ్రీనివాస్‌యాదవ్ ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన హామీలు ఎందుకు అమలు చేయడం లేదని నిలదీశారు. బీఆర్ఎస్ హయంలో ఆర్టీసీ కార్మికుల సమస్యలపై కేబినెట్‌లో నిర్ణయం తీసుకొని వాటిని పరిష్కరించే దిశగా ఆ ఫైల్‌ను గవర్నర్ దగ్గరకు పంపించామని, తర్వాత ఎన్నికల్లో బీఆర్ఎస్ అధికారం కోల్పోయిందని తెలిపారు. ఆర్టీసీ కార్మికులకు టెంట్ సామాన్లు ఇవ్వరాదని వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణ పరిధిలో టెంట్ హౌస్ నిర్వాహకులను - మిగతా2లో



## ఇంధన భద్రత పై భారత్ దృష్టి

తెలంగాణ పత్రిక ప్రతినిధి

ఇంధన భద్రతకు భారత్ పెద్ద పీట వేస్తోంది. సబ్సిడీలు ఇచ్చి దేశీయంగా డిమాండ్‌ను పెంచడంపై దృష్టి పెట్టింది. భవిష్యత్ ఇంధనంగా రూపొందనున్న హరిత హైడ్రోజన్ రంగం పై పట్టు సాధించేందుకు చైనా, భారత్‌లు చాలా వ్యూహాత్మకంగా పావులు కదుపుతున్నాయి. పెద్ద ఎత్తున గ్రీన్ హైడ్రోజన్ అంటే పునర్వినియోగ ఇంధనాన్ని ఉపయోగించడం ద్వారా నీటి ఎలక్ట్రాలసిస్ ద్వారా ఉత్పత్తయ్యే హైడ్రోజన్ ఉత్పత్తి సామర్థ్యాన్ని నిర్మించుకునేందుకు ఇరు - మిగతా2లో



## తమిళనాడులో పోలింగ్ ప్రారంభం



తెలంగాణ పత్రిక ప్రతినిధి

తమిళనాడు అసెంబ్లీ పోలింగ్ గురువారం ఉదయం ప్రారంభం అయ్యింది. ఓటర్లు ఓటేసేందుకు బారులు తీరారు. పలువురు ప్రముఖులు ముందుగానే వచ్చి ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా పలువురు హీరోలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. సూపర్ స్టార్ రజనీకాంత్ చెన్నైలోని స్టెల్లా మారిస్ కాలేజీలో పోలింగ్ బూత్ నెంబర్ 237లో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇక మక్కల్ నీది మయ్యమ్ (ఎంఎన్ఎం) చీఫ్, ప్రముఖ నటుడు కమల్ హాసన్, ఆయన కుమార్తె శృతిహాసన్ ఆళ్వార్ పేట స్కూల్ కు చేరుకుని తమ ఓటు హక్కుని వినియోగించుకున్నారు. - మిగతా2లో

## ఆర్టీసి సమ్మె పై కాంగ్రెస్ ద్వంద్వ వైఖరి

## ఇచ్చిన హామీ మేరకు నడుచుకోవాలి

తెలంగాణ పత్రిక ప్రతినిధి

ఆర్టీసీ కార్మికుల సమ్మె డిమాండ్లను పరిష్కరించకపోతే తెలంగాణలో 'మరో సకల జనుల సమ్మె' తప్పదని బిఆర్ఎస్ నేతలు హెచ్చరించారు. కమిటీలతో ఇంకా ఎంతకాలం తమను మభ్య పెడుతూ, కాలయాపన చేస్తారని ప్రశ్నించారు. రాష్ట్ర సాధనలో అగ్రభాగా ఉన్న ఆర్టీసీ కార్మికులను - మిగతా2లో



## తెలంగాణ భవిష్యత్ కెసిఆర్‌కే సాధ్యం

తెలంగాణ పత్రిక ప్రతినిధి

కుట్రలు, కుతంత్రాలతో పాలన కొనసాగిస్తున్నకాంగ్రెస్ ప్రభుత్వం నుంచి తెలంగాణ భవిష్యత్‌ను కాపాడటమే కేసీఆర్ లక్ష్యమని బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్నారు. సిరిసిల్ల బీఆర్ఎస్ కార్యాలయంలో - మిగతా2లో



## నేటి నుంచి స్కూళ్లకు వేసవి సెలవులు

తెలంగాణ పత్రిక ప్రతినిధి

తెలంగాణలోని పాఠశాల విద్యార్థులకు వేసవి సెలవుల సందడి మొదలైంది. పెరుగుతున్న ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని విద్యాశాఖ కీలక నిర్ణయం తీసుకుంది. గురువారం - మిగతా2లో




## బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో భాజపాదే విజయం



తెలంగాణ పత్రిక ప్రతినిధి

బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో భాజపా తప్పకుండా విజయం సాధిస్తుందని ప్రధాని నరేంద్ర మోదీ ధీమా వ్యక్తం చేశారు. మే 4న ఎన్నికల ఫలితాలు వెలువడ్డాక రాష్ట్రమంతా మిఠాయిలు పంచుతామని పేర్కొన్నారు. పశ్చిమ బెంగాల్‌లోని నదియాలో జరిగిన ఎన్నికల ప్రచారంలో ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొన్నారు. గతంలో మనం చూసుకుంటే భారీగా ఓటింగ్ జరిగిన ప్రాంతాల్లో భాజపా ఘన విజయం సాధించింది. బెంగాల్‌లో కూడా - మిగతా2లో

# కార్మికులు తొందరపాటు నిర్ణయాలు తీసుకోవద్దు

-మొదటిపేజీ తరువాయి

ఆర్టీసీ కార్మికులు తొందరపాటు నిర్ణయాలు తీసుకోవద్దని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఈమేరకు ఆయన కేబినెట్ భేటీలో మాట్లాడారు. ప్రాణాలు తీసుకోవడం వల్ల సమస్య పరిష్కారం కాదన్నారు. సమస్యలు పరిష్కరించేందుకు తాము చిత్తశుద్ధితో ఉన్నామని.. ఈ అంశంపై ప్రభుత్వం దృష్టి సారించిందని తెలిపారు. శుక్రవారం కార్మిక సంఘాలతో చర్చించాలని మంత్రులకు సీఎం సూచించారు. ఈక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో మంత్రులు.. కార్మిక సంఘాలతో సమావేశం కానున్నారు. నర్సంపేటలో ఓ డ్రైవర్ ఆత్మహత్యాయత్నానికి ఒడిగట్టిన ఘటన నేపథ్యంలో సిఎం ఈ వ్యాఖ్యలు చేసినట్లుగా తెలుస్తోంది. ఇదిలావుంటే  ఆర్టీసీ కార్మికులు సంయమనం పాటించి... సమ్మె విరమించాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు విజ్ఞప్తి చేశారు. సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తప్పకుండా చర్చలు జరుపుతుందని గురువారం విడుదల చేసిన ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఆర్టీసీ కార్మికులు ఎలాంటి తొందర పాటు నిర్ణయాలు తీసుకోవద్దని, ప్రాణాలు తీసుకునే అనాలోచిత చర్యలకు పాల్పడి మీ కుటుంబాలకు అన్యాయం చేయొద్దని విజ్ఞప్తి చేశారు. క్షణికావేశంతో  కొత్త సమస్యలు వస్తాయని, ప్రేరేపిత శక్తుల ఒత్తిడికి బలి కావొద్దని కోరారు. కార్మికుల సమస్యల్ని పరిష్కరించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, వెంటనే చర్చలకు ముందుకు రావాలని కార్మిక సంఘాల నేతలకు పిలుపునిచ్చారు. కార్మికులు ఆత్మనిబ్బరంతో ఉండాలని... ప్రభుత్వం తో చర్చల ద్వారా తమ సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. మరోవైపు.. ఈయూ ఆఫీసులో ఆర్టీసీ జేఏసీ అత్యవసర సమావేశం నిర్వహించింది. ఈ సందర్భంగా జేఏసీ ఛైర్మన్ వెంకన్న, వైస్ ఛైర్మన్ థామస్‌రెడ్డి తదుపరి కార్యాచరణ ప్రకటించారు. ఈ నెల 24న అన్ని డిపోల ముందు ఆర్టీసీ కార్మికుల మౌన ప్రదర్శన, 25న అన్ని డిపోల్లో వంటవార్పు, 26న జిల్లాల్లో ఆర్టీసీ సంఘాల కార్మిక కవాతు, 27న ప్రజాప్రతినిధులకు వినతిపత్రాల అందజేత, అన్ని డిపోల్లో బతుకమ్మలతో మహిళా ఉద్యోగుల నిరసన, 29న డిపోల ముందు ఆర్టీసీ కార్మికుల అర్ధనగ్న ప్రదర్శనలు ఉంటాయన్నారు.

# బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో భాజపాదే విజయం

-మొదటిపేజీ తరువాయి

బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో భాజపా తప్పకుండా విజయం సాధిస్తుందని ప్రధాని నరేంద్ర మోదీ ధీమా వ్యక్తం చేశారు. మే 4న ఎన్నికల ఫలితాలు వెలువడ్డాక రాష్ట్రమంతా మిఠాయిలు పంచుతామని పేర్కొన్నారు. పశ్చిమ బెంగాల్‌లోని నదియాలో జరిగిన ఎన్నికల ప్రచారంలో ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొన్నారు. గతంలో మనం చూసుకుంటే భారీగా ఓటింగ్ జరిగిన ప్రాంతాల్లో భాజపా ఘన విజయం సాధించింది. బెంగాల్‌లో కూడా మే 4న భాజపా చరిత్ర సృష్టించనుంది. ఆ తర్వాత రాష్ట్రమంతా మిఠాయిలు పంచి వేడుక చేసుకుందాం. దాంతో పాటు ఝాల్‌ముఢీ కూడా పంచుతాం. ఈ మధ్యే నేను విన్నాను. ఝాల్‌ముఢీ కొందరికి షాక్ కొట్టించింది. అది నేను తింటే మంట మాత్రం టీఎంసీకి తగిలిందని వ్యంగ్యాస్త్రాలు గుప్పించారు. అయిదు దశాబ్దాలుగా రాజకీయాల్లో ఉన్నానని, ఈ ఎన్నికల్లో మాత్రమే హింస తక్కువగా జరిగిందని పేర్కొన్నారు. ఎన్నికలు ఇంత ప్రశాంతమైన వాతావరణంలో కొనసాగడం కీలకమైన పరిణామం అన్నారు. పశ్చిబెంగాల్‌లో అధికారంలో ఉన్న తృణమూల్ కాంగ్రెస్‌కి ఝుల్మురి భయం కరమైన షాక్ ఇచ్చిందని ప్రధాని మోడీ అన్నారు. టిఎంసి చొరబాటుదారులకు ఆశ్రయం కల్పించడం, మహా జంగల్ రాజ్ ను పోత్సహిస్తోందని మోడీ ఆరోపించారు. బెంగాల్ లో బిజెపి అధికారంలోకి వస్తే మతువా, నమశూద్ర వర్గాలకు ఆశ్రయం కల్పిస్తామని మోడీ  కృష్ణానగర్లో జరిగిన ఎన్నికల ర్యాలీలో హామీనిచ్చారు.. ఈ ర్యాలీలో మోడీ ప్రసంగించారు. 'మీరు బిజెపి- ఎన్డిఎ విజయ పతాకాన్ని ఎగురవేయాలి. మే 4న బెంగాల్లో బిజెపి విజయోత్సవాలు జరుగుతాయి. ఈ సందర్భంగా స్వీట్లు పంపిణీ చేస్తారు. ఝుల్మురిని కూడా అందజేస్తారు. ఝుల్మురి కొంతమందికి పిడుగులాంటి షాక్ ఇచ్చింది. నేను ఝుల్మురి తిన్నాను. కానీ ఆ ఝుల్ (మసాలా) టిఎంసిని తాకింది' అని అన్నారు. బెంగాల్ ప్రజలు టిఎంసి పాలనను వ్యతిరేకిస్తున్నారు. 15ఏళ్ల క్రితం కమ్యూనిస్టులను వ్యతిరేకించారు. ఇప్పుడు టిఎంసి జంగిల్ రాజ్ కి వ్యతిరేకంగా నిలబడ్డారు. దీనికి అణచివేతదారులు, అవినీతిపరులే జవాబుదారీగా ఉంటారు. మా మంత్రం సబ్కా సాథ్, సబ్కా వికాస్ అని మీకు తెలుసు. మే 4వ తేదీ తర్వాత పశ్చిమ బెంగాల్లో సుపరిపాలనకు కొత్త హామీ ప్రారంభం కానుందని అన్నారు. మతువా సమాజం, నమశ్రూద సమాజం, శరణార్థి కుటుంబాలు టిఎంసికి భయపడాల్సిన పనిలేదు. మీకు ఎవరు హానీ చేయలేరు. ఆశ్రయం, గౌరవం కోరుతూ భారతదేశానికి వచ్చిన వారందరికీ తాను అండగా నిలుస్తారని మోడీ హామీనిచ్చారు. బెంగాల్లో ఏర్పడే బిజెపి ప్రభుత్వం సిఎఎ కింద పౌరసత్వం మంజూరు చేసే పక్రియను వేగవంతం చేస్తోందని మోడీ అన్నారు. దేశంలోని ప్రతి భారత పౌరుడికి దక్కాల్సిన ప్రతి హక్కు, ప్రయోజనం మీకు లభిస్తుందని మోడీ హామీనిచ్చారు. నేడు బెంగాల్లో మొదటి దశ ఎన్నికలు జరుగుతున్నాయి. నేడు తమిళనాడులో కూడా జరుగుతున్నాయి. ఓటర్లందరికీ శుభాకాంక్షలు. ఈసారి ప్రతి ఒక్కరూ కొత్త ఓటింగ్ రికార్డులు సృష్టించాలని మోడీ ఓటర్లను కోరారు. బెంగాల్ లో గత 50 ఏళ్లలో హింసను కనిష్ట స్థాయికి పరిమితం చేసిన మొదటి ఎన్నిక ఇదే అని మోడీ చెప్పారు. లేకపోతే, ఇక్కడ ప్రతి వారం ఎవరో ఒకరిని ఉరితీయడం, దానిని ఆ తర్వాత ఆత్మహత్యగా క్రితీకరించడం చేసేవారు.

# ఆర్టీసీ కార్మికుల పై కక్షసాధింపు ధోరణి

-మొదటిపేజీ తరువాయి

ఆర్టీసీ సంస్థను ప్రైవేట్ పరం చేసే దిశగా కుట్రలు చేస్తున్నదని మాజీమంత్రి శ్రీనివాస్‌యాదవ్ ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన హామీలు ఎందుకు అమలు చేయడం లేదని నిలదీశారు. బీఆర్ఎస్ హయంలో ఆర్టీసీ కార్మికుల సమస్యలపై కేబినెట్‌లో నిర్ణయం తీసుకొని వాటిని పరిష్కరించే దిశగా ఆ ఫైల్‌ను గవర్నర్ దగ్గరకు పంపించామని,  తర్వాత ఎన్నికల్లో బీఆర్ఎస్ అధికారం కోల్పోయిందని తెలిపారు. ఆర్టీసీ కార్మికులకు టెంట్ సామాన్లు ఇవ్వరాదని వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణ పరిధిలో టెంట్ హౌస్ నిర్వాహకులను పోలీసులు నోటీసులు ఇవ్వడం పై డీజీపీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఢిల్లీ వెళ్లిన రేవంత్ రెడ్డి ఎన్డీయే కూటమి నేతలతో బ్రేక్ ఫాస్ట్ చేస్తుంటే తెలంగాణలో  నిజమైన కాంగ్రెస్ నాయకులకు సోయి లేదా అంటూ ప్రశ్నించారు. కాళేశ్వరం కేసులో హైకోర్టు ఇచ్చిన తీర్పు ప్రభుత్వానికి చెంపపెట్టు లాంటిదని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.మేధా పర్వతం లాంటి కేసీఆర్ పై ఉమ్మేస్తే తిరిగి కాంగ్రెస్ నాయకుల పైనే పడిందని విమర్శించారు. కేసీఆర్ నాయకత్వంలో నీళ్లు , నిధులు, నియామకాల ట్యాగ్ లైన్ తో తెలంగాణ ఉద్యమాన్ని నడిపి తెలంగాణ సాధించిన నాయకుడు కేసీఆర్అని పేర్కొన్నారు. వచ్చిన తెలంగాణలో రైతులు సంతోషంగా ఉండాలని ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కాళేశ్వరం నిర్మించారని గుర్తు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో ఒక బ్యారేజ్ మేడిగడ్డ . కాళేశ్వరం అంటే 100 కంపోనెట్లని, అందులో మేడిగడ్డ బ్యారేజ్ ఒకటని అన్నారు. మేడిగడ్డలో రెండు పిల్లర్లు కుంగిపోతే రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి ఇద్దరు కలిసి లక్ష కోట్ల అవినీతి అంటూ తమ పై దుష్ప్రచారం చేశారని ఆరోపించారు. మేడిగడ్డలో కుంగిన రెండు పిల్లర్లను రిపేర్ చేస్తామని ఎల్అండ్‌టీ ముందుకు వస్తే బెదిరించారని తెలిపారు. మేడిగడ్డ కుంగినప్పుడు ఆగమేఘాల మీద వచ్చిన ఎన్డీఎస్ఏ , ఎస్ఎల్‌బీసీ కుంగి 8 మంది చనిపోతే ఎందుకు రాలేదని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా లక్షల ఎకరాలకు సాగునీరు ఇచ్చామని, కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారానే తెలంగాణ రాష్ట్రంలో అత్యధికం గా వరి ధాన్యం వచ్చింది. వచ్చిన ధాన్యం చూసి కేంద్రమే ఆశ్చర్యపోయింది. ఆఖరికి వరి కొనలేమని కేంద్రం చేతులెత్తేసిందని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డికి పరిపాలన చేత కాదని, అన్ని వర్గాల వారు ప్రభుత్వం పై కోపంతో ఉన్నారని వెల్లడించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే ముఠా గోపాల్ , బీ ఆర్ఎస్ ఖైరతా బాద్ ఇన్‌చార్జి మన్నె గోవర్ధన్ రెడ్డి , కార్పొరేషన్ మాజీ చైర్మన్ వాసుదేవ రెడ్డి , బీసీ కమిషన్ మాజీ సభ్యుడు కె. కిషోర్ గౌడ్ పాల్గొన్నారు.

# ఇంధన భద్రత పై భారత్ దృష్టి

-మొదటిపేజీ తరువాయి

పెద్ద ఎత్తున గ్రీన్ హైడ్రోజన్  అంటే పునర్వినియోగ ఇంధనాన్ని ఉపయోగించడం ద్వారా నీటి ఎలక్ట్రాలసిస్ ద్వారా ఉత్పత్తయ్యే హైడ్రోజన్ ఉత్పత్తి సామర్థ్యాన్ని నిర్మించుకునేందుకు ఇరు దేశాలు పెద్ద మొత్తంలో నిధులను ఖర్చు చేస్తున్నాయి. అయితే పారిశ్రామిక ఆధిపత్యాన్ని నిలుపుకోవడంపై చైనా దృష్టి కేంద్రీకరించగా, పశ్చిమ దేశాల్లో ఈ రంగంలో కొంత స్తబ్దత నెలకొన్న నేపథ్యంలో ఇరు దేశాలు ఈ రంగంలో తమ మార్కెట్‌ను పెంచుకోవడానికి చూస్తున్నాయి. ఇందుకు అవసరమైన రాజకీయ సంకల్పం, ఆర్థిక తోడ్పాటు సమకూర్చుకుంటున్నాయి.వాతావరణ కాలుష్యానికి ఇతోధికంగా దోహద పడుతున్న బొగ్గుకు దూరంగా వెళ్లాలని చైనా ప్రయత్నిస్తోంది. ఇందుకోసం 200కోట్ల డాలర్ల ప్రాజెక్టులో భాగమైంది. భారత్ దాదాపుగా 210కోట్ల డాలర్ల విలువ చేసే సబ్సిడీల తోడ్పాటుతో 2030కల్లా ఏటా 50లక్షల మెట్రిక్ టన్నుల హరిత హైడ్రోజన్‌ను ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇది ప్రస్తుత గ్లోబల్ మార్కెట్‌కు ఐదు రెట్లు ఎక్కువగా వుంది. అప్పటికి చైనా ఉత్పత్తికి దాదాపుగా రెట్టింపని అంచనా వేస్తున్నారు. హించిన దానికన్నా మరింత అధికంగా వ్యయ పరిమితులు నెలకొంటూ వుండడంతో ఈ దశాబ్దం ప్రారంభంలో పెట్టుకున్న గ్రీన్ హైడ్రోజన్ లక్ష్యాలకు దూరంగా పశ్చిమ దేశాలు వెనక్కి మళ్ళుతున్నాయి. అదే సమయంలో ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన చైనా, భారత్‌లు పెద్ద ఎత్తున ఉత్పత్తికి నడుం బిగించాయి. ఈ రంగంలో రెండు దేశాల లక్ష్యాలు వేర్వేరైనా ఇరు దేశాలకు ఉమ్మడిగా వున్నది రాజకీయ సంకల్పం, అధికారం. పెద్ద ఎత్తున తయారుచేయడం ద్వారా వ్యయం తగ్గేలా, డిమాండ్ పెరిగేలా మార్కెట్‌ను ఉనికిలోకి తీసుకురావడంపై దృష్టి పెట్టాయి. ర్గి÷నైరీలు, ఎరువుల ప్లాంట్లు, ఉక్కు తయారీ సంస్థల నుండి హామీలకు సబ్సిడీలను ముడిపెడుతూ ప్రైవేటు పెట్టుబడులను భారత్ రాబడుతోంది. ఇక్కడ ఇంధన భద్రత వుండాలనే భారత్ లక్ష్యం చాలా స్పష్టంగా వుంది.భారత్‌లో హైడ్రోజన్‌ను ప్రధానంగా దిగుమతి చేసుకున్న ఖనిజవాయువు నుండి తయారుచేస్తారు. అయితే పశ్చిమాసియాలో తాజా పరిణామాలతో నేచురల్ గ్యాస్ సరఫరా ఇబ్బందుల్లో పడింది. మరోవైపు చైనా ప్రభుత్వ రంగంలోని దిగ్గజాలను లేదా ప్రైవేటు సంస్థలను రంగంలోకి దింపడం ద్వారా పెద్ద ఎత్తున పారిశ్రామిక ప్రాజెక్టులకు సిద్ధమవుతోంది. పరిశుద్ధమైన ఇంధనం దిశగా మళ్ళాలని యావత్ పారిశ్రామిక రంగం అడుగులు వేసే తరుణంలో హైడ్రోజన్ ఉత్పత్తిలో తన ఆధిపత్యాన్ని పరిరక్షించుకోవాలని చైనా లక్ష్యంగా పెట్టుకుంది.

## తమిళనాడులో పోలింగ్ ప్రారంభం

-మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా పలువురు హీరోలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. సూపర్ స్టార్ రజనీకాంత్ చెన్నైలోని స్టెల్లా మారిస్ కాలేజీలో పోలింగ్ బూత్ నెంబర్ 237లో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇక మక్కల్ నీది మయ్యమ్ (ఎంఎన్‌ఎం) చీఫ్, ప్రముఖ నటుడు కమల్ హాసన్, ఆయన కుమార్తె శృతిహాసన్ ఆళ్వార్ పేట స్కూల్ కు చేరుకుని తమ ఓటు హక్కుని వినియోగించుకున్నారు. మరో ప్రముఖ నటుడు ఎస్. అజిత్ కుమార్ చెన్నైలోని తిరువాన్మియూర్ లో ఓటు వేశారు. కాగా, ప్రముఖ నటుడు ప్రభు, విక్రమ్ ప్రభు, శివకార్తికేయన్ లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. 'ఓటు వేయడం అనేది భారత పౌరుల హక్కు. దయచేసి ఆ ఓటుహక్కును వినియోగించుకోండి' అని ఈ సందర్భంగా హీరో ప్రభు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. తమిళనాడులో మొత్తం 234 స్థానాల్లో ఓటింగ్ జరుగుతోంది. తొలి గంటల్లో పలువురు ప్రముఖులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉదయం 11 గంటల వరకు తమిళనాడులో 37.56 శాతం ఓటింగ్ నమోదైంది. శివగంగ ప్రాంతంలోని పోలింగ్ కేంద్రంలో కేంద్ర మాజీ మంత్రి పి. చిదంబరం ఓటేశారు. భాజపా నేత ఖుష్బూ, నటి త్రిష ఓటు హక్కు వినియోగించుకున్నారు.

## ఆర్టీసీ సమ్మెపై కాంగ్రెస్ ద్వంద్వ వైఖరి

-మొదటిపేజీ తరువాయి

ఆర్టీసీ కార్మికుల సమ్మె డిమాండ్లను పరిష్కరించకపోతే తెలంగాణలో 'మరో సకల జనుల సమ్మె' తప్పదని బిఆర్ఎస్ నేతలు హెచ్చరించారు. కమిటీలతో ఇంకా ఎంతకాలం తమను మభ్యపెడుతూ, కాలయాపన చేస్తారని ప్రశ్నించారు. రాష్ట్ర సాధనలో అగ్రభాగా ఉన్న ఆర్టీసీ కార్మికులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తున్నదని ఎమ్మెల్యే వేముల ప్రశాంతరెడ్డి  విమర్శించారు. ఆర్టీసీని ప్రైవేట్‌పరం చేయడానికి ఈ ప్రభుత్వం కుట్రలు చేస్తున్నదని ధ్వజమెత్తారు. ఒక్కసారి ఆర్టీసీ ప్రైవేట్‌పరమైతే ప్రజలకు భారం తప్పదని హెచ్చరించారు. ఇది ఒక ఆర్టీసీ కార్మికుల సమస్య కాదని, యావత్తు తెలంగాణ ప్రజల సమస్య అని తెలిపారు. ఆర్టీసీ కార్మికుల విలీనంపై సర్కార్ వైఖరేమిటో చెప్పాలని ప్రశ్నించారు. అధికారుల కమిటీ ఎలాంటి సమస్యలకూ పరిష్కారం చూపలేదని తెలిపారు. తమను పిలిచిన చర్చల్లో ఒక్క మంత్రి లేరని, అందుకే ఐఏఎస్ అధికారుల కమిటీ చేతులెత్తేసిందని తెలిపారు. ఆర్టీసీ కార్మికుల సమ్మెకు రాష్ట్రవ్యాప్తంగా సకల జనుల మద్దతు ఉన్నదని తేల్చి చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాటలతో కాలయాపన చేయకుండా చేతల్లో తమ పనితనం చూపించాలని డిమాండ్ చేశారు.

## తెలంగాణ భవిష్యత్ కెసిఆర్‌కే సాధ్యం

-మొదటిపేజీ తరువాయి

కుట్రలు, కుతంత్రాలతో పాలన కొనసాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం నుంచి తెలంగాణ భవిష్యత్‌ను కాపాడటమే కేసీఆర్ లక్ష్యమని బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్నారు. సిరిసిల్ల బీఆర్ఎస్ కార్యాలయంలో బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల జరిగిన జగిత్యాల సభ తెలంగాణ సమాజానికి దిక్సూచిగా నిలిచిందని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి పోవాలే కేసీఆర్ రావాలేనని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు యావత్ తెలంగాణ ప్రజలకు జీవధార అని వెల్లడించారు. హైకోర్టు తీర్పు రేవంత్ రెడ్డికి చెంప పెట్టు అని వివరించారు. కేసీఆర్, హరీష్‌రావు, అధికారులను కేసులో ఇరికించాలని చేసిన కుట్రలు పటాపంచలయ్యాయని అన్నారు. ప్రతి రోజు రేవంత్ రెడ్డికి కలలో కేసీఆర్ కనపడుతున్నాడని తెలిపారు.

## నేటి నుంచి స్కూళ్లకు వేసవి సెలవులు

-మొదటిపేజీ తరువాయి

సాధారణంగా ఏప్రిల్ నెలాఖరు వరకు తరగతులు నిర్వహించేవారు, కానీ ఈసారి ఎండలు తీవ్రమవుతుండటంతో విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ముందస్తుగానే సెలవులు ప్రకటించారు. విద్యా సంవత్సరం చివరి రోజైన గురువారంతో తరగతులు ముగియనుండటంతో, స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టరేట్ ఒక ముఖ్యమైన ఆదేశాన్ని జారీ చేసింది. అన్ని ప్రభుత్వ స్కూళ్లు, మోడల్ స్కూళ్లు, కేజీబీవీలలో తల్లిదండ్రుల-ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశాల్లో విద్యార్థుల ప్రగతి నివేదికలను అందజేయడమే కాకుండా వేసవి కాలాన్ని ఎలా సద్వినియోగం చేసుకోవాలో చర్చించారు. వరుస పరీక్షల ఒత్తిడి తర్వాత విద్యార్థులకు ఈ 50రోజుల సెలవులు గొప్ప ఉపశమనాన్ని ఇస్తాయి. అయితే ఎండలు ఎక్కువగా ఉన్నందున, పిల్లలు బయట తిరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్లు సూచిస్తున్నారు. మొత్తానికి సందడి, కేరింతల మధ్య పిల్లల వేసవి విడిది రేపటి నుంచే ప్రారంభం కాబోతోంది.

## ఎల్బీనగర్ నుండి హయత్ నగర్ వరకు కారిడార్

-మొదటిపేజీ తరువాయి

సుమారు 941 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టే ఈ ప్రాజెక్ట్ లో రాష్ట్ర వాటాగా 200కోట్లు ఇచ్చేందుకు ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సుముఖత వ్యక్తం చేశారని తెలిపారు. నాగపూర్ తర్వాత ఇండియాలో చేపట్టే రెండో పెద్ద ప్రాజెక్ట్ అన్నారు. ఈ ప్రాజెక్ట్ పూర్తయితే ఎల్బీనగర్,హయత్ నగర్ ప్రాంతాల్లోని 54 కాలనీల్లో నివసించే సుమారు 20లక్షల మంది ప్రజలకు పెద్ద ఉపశమనం లభిస్తుందని,హైదరాబాద్ - విజయవాడ దారిలో రాకపోకలు సాగించే లక్షల మంది 15నిమిషాల్లోపే సిటీ క్రాస్ చేస్తారని అన్నారు. ఎన్‌హెచ్ 65 రూట్ లో ఎల్బీనగర్ నుండి హయత్ నగర్ వరకు విపరీతమైన రద్దీ ఏర్పడి,రోడ్ క్రాస్ చేసేటప్పుడు నిత్యం యాక్సిడెంట్స్ జరుగుతున్నాయని మంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. ఈ డబుల్ డెక్కర్ ఎలివేటెడ్ కారిడార్ పూర్తయితే సమీప కాలనీల్లో నివసించే ప్రజలు కింద సర్వీస్ రోడ్డు ద్వారా సులువుగా రోడ్డు దాటవచ్చు అని,ట్రాఫిక్ ఇబ్బందులు కూడా తొలగిపోతాయని చెప్పారు. దీనికి వీలైనంత త్వరగా సాంక్షన్స్ చేసుకొని,టెండర్ పక్రియ పూర్తి చేసేలా కృషి చేయాలని  అధికారులకు సూచించారు. డబుల్ డెక్కర్ ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణ పనులు వార్షిక ప్రణాళికలో ఇప్పటికే పొందుపర్చామని కృష్ణ ప్రసాద్ తెలిపారు. కింద సర్వీస్ రోడ్డు, మధ్యలో జాతీయ రహదారి,పైన మెట్రో రైలు నిర్మాణం నేపథ్యంలో సాంకేతికంగా పిల్లర్ ఫౌండేషన్,స్టక్చుర్స్, మెట్రో స్టేషన్స్ వంటి అంశాల పై చర్చించారు.

# అనంతపల్లి గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభం





సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 23, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం అనంతపల్లి గ్రామంలో చొప్పదండి ఎమ్మెల్యే, కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డీసీఎం మాజీ చైర్మన్ ముదిగంటి సురేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వన్నెల రమణారెడ్డి, బోయినపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బోయిని ఎల్.ఎస్. యాదవ్, వైస్ చైర్మన్ నిమ్మ వినోద్ రెడ్డి మరియు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాల్గొన్నారు. అదేవిధంగా తడగొండ సర్పంచ్ ఉయ్యాల శీనన్న, అనంతపల్లి సర్పంచ్ గంగాధర కావ్య లక్ష్మణ్, పాలకవర్గ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ సర్పంచ్ వంగపల్లి సత్యనారాయణ రెడ్డి, అల్వాల ధర్మయ్య, మండల కార్యదర్శి జాగిరి వెంకటేష్ గౌడ్, సోషల్ మీడియా ప్రతినిధి నేరెళ్ల పద్మ మునిందర్, గ్రామ శాఖ అధ్యక్షులు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రైతులకు మద్దతుగా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను నాయకులు వివరించారు. వడ్ల కొనుగోలు కేంద్రం ద్వారా రైతులకు సకాలంలో న్యాయమైన ధర లభిస్తుందని తెలిపారు. అనంతపల్లి గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభం.

# సాంఘిక సంక్షేమ మహిళ డిగ్రీ కళాశాలను సందర్శించిన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి

-పాల్గొన్న జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్.

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 23

మహిళ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు అందిస్తున్న ఉదయం అల్పాహారాన్ని పరిశీలించి, భోజన నాణ్యత, పరిశుభ్రత, వంటశాల నిర్వహణపై వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారికి అందుతున్న ఆహారం నాణ్యత, రుచిపై అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. భోజనం సమయానికి అందుతున్నదా అనే అంశాన్ని కూడా పరిశీలించారు. డైట్ మెను, వంటగది పరిశుభ్రత, నీటి వినియోగం, నిల్వ విధానాలు, కిచెన్ షెడ్ నిర్వహణపై ప్రత్యేకంగా పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి అల్పాహారం చేశారు. సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా వెల్ఫేర్ వీక్ నిర్వహణ ద్వారా ప్రజా ప్రభుత్వం సేవలను ప్రజలకు మరింత చేరువ చేస్తున్నదని తెలిపారు. సంక్షేమ విద్యాసంస్థల్లో విద్యార్థులకు అందించే భోజనం నాణ్యతపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని పేర్కొన్నారు. పిల్లల ఆరోగ్యం దృష్ట్యా పోషకాహారం సమృద్ధిగా అందేలా చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వం నిర్దేశించిన మెనూను ఖచ్చితంగా అమలు చేయాలని సూచించారు. పరిశుభ్రత ప్రమాణాలను కచ్చితంగా పాటిస్తూ ప్రతి విద్యార్థికి సమయానికి అల్పాహారం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం సంక్షేమ విద్యాసంస్థల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారం, మెరుగైన సౌకర్యాలు కల్పించడం ద్వారా వారి భవిష్యత్తు బలపడుతుందని పేర్కొన్నారు. కళాశాలల్లో ఎలాంటి లోపాలు ఉన్నా వెంటనే పరిష్కరించాలని, విద్యార్థులకు ఉత్తమ వసతులు అందించేందుకు అధికారులు కృషి చేయాలని సూచించారు. జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్యం దృష్ట్యా వారికి అందించే అల్పాహారం నాణ్యంగా, పోషకాహార ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలని తెలిపారు. వంటశాలల్లో పరిశుభ్రతను తప్పనిసరిగా పాటించాలని, నాణ్యమైన పదార్థాలతో ఆహారం సిద్ధం చేయాలని సూచించారు. సంక్షేమ పాఠశాలల్లో మెనూ సమర్థవంతంగా అమలు కావాలని, విద్యార్థులకు సురక్షితమైన, శుభ్రమైన వాతావరణంలో అల్పాహారం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, జిల్లా సంక్షేమ అధికారి కె. రాజ్ కుమార్, జిల్లా గ్రంధాలయ చైర్మన్ దినేష్, జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల వాణి, తహసీల్దార్, ఎంపిడివో, మండల విద్యాధికారి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర





-రైతులు సన్నరకం వడ్లు సాగు చేయాలి
-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 23, తెలంగాణ పత్రిక

ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే రైతులకు మద్దతు ధర అందుతుందని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. తంగళ్లపల్లి మండలం గోపాలరావుపల్లె గ్రామంలో ఐకేపీ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని గురువారం జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంలో కల్పించిన వసతులను పరిశీలించారు. ఎంత ధాన్యం వస్తుందని, గన్ని బ్యాగ్స్ పై నిర్వాహకులను ఆరా తీశారు. ధాన్యం తేమ శాతం పరిశీలించారు. హమాలీలు ఎందరు ఉన్నారో అడిగి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. కొనుగోలు కేంద్రంలో అన్ని వివరాలతో ఫ్లెక్సీ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ధాన్యాన్ని ప్యాడీ క్లీనర్ తో శుభ్రం చేయించాలని సూచించారు. టార్పాలిన్లు అందుబాటులో ఉండాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు చేసిన వివరాలు ఎప్పటికప్పుడు ఆన్లైన్లో నమోదు చేయాలని ఆదేశించారు. నిబంధనల ప్రకారం అన్ని వసతులు కల్పించాలని సూచించారు. కేటాయించిన మిల్లులకు ధాన్యం తరలించేందుకు ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. రానున్న సీజన్ లో రైతులు సన్నరకం వడ్లు సాగు చేయాలని పిలుపు నిచ్చారు. రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. పరిశీలనలో జిల్లా పౌర సరఫరాల అధికారి బుచ్చిబాబు, మేనేజర్ నరసింహ, తహసీల్దార్ విజయ్ ప్రకాశ్ రావు, ఏపీఎం, ఏవో తదితరులు పాల్గొన్నారు.

# ఐడీఓసీలో ఘనంగా భగీరథ మహర్షి జయంతి

-పాల్గొన్న అదనపు కలెక్టర్ బిఎస్ లత.

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 23

జిల్లా కలెక్టరేట్ లో రెవిన్యూ అదనపు కలెక్టర్ బిఎస్ లత భగీరథ మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదనపు కలెక్టర్ బిఎస్ లత మాట్లాడుతూ సమాజ హితం కోసం ఆనాడు భగీరథుడు అవిశ్రాంతంగా కృషి చేసి నేటి సమాజానికి కూడా ఆదర్శప్రాయుడయ్యారని కొనియాడారు. మహనీయులను స్మరించుకుంటూ వారి స్ఫూర్తితో ముందుకు సాగేందుకు వీలుగా తెలంగాణ ప్రభుత్వం వారి జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ అభివృద్ధి అధికారిణి జి సునీత, కలెక్టరేట్ ఏవో కిషన్, వివిధ జిల్లా అధికారులు, అధికారులు, సంఘ ప్రతినిధులు, సిబ్బంది పాల్గొన్నారు.



# వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే డా సంజయ్

-అదనపు కలెక్టర్ బి ఎస్ లత, జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్, మున్సిపల్ చైర్ పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్.



జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 23

తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం జగిత్యాల ఆద్వర్యంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు గాజంగి నందయ్య, ఏఎంసి ఛైర్మెన్ గడ్డం నారాయణరెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్, డిసిఓ మనోజ్ , డిసిఎస్ఓ జితేందర్ రెడ్డి, ఎమ్మార్వో హాకిం, డిఎంఓ ప్రకాష్, సెక్రటరీ శ్రీనివాస్ రావు, మాజీ ఏఎంసి ఛైర్మెన్ నక్కల రవీందర్ రెడ్డి, నాయకులు సర్పంచులు, నాయకులు, రైతులు, అధికారులు, తదితరులు, పాల్గొన్నారు.

# నీలోజిపల్లి & రాజన్నపేట అంగన్వాడీలలో పోషణ పక్వాడ కార్యక్రమాలు నిర్వహణ



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 23, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్పల్లి మండలం నీలోజిపల్లి గ్రామంలో అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ ఆవుల లక్ష్మి, అంగన్వాడీ హెల్పర్ కమలతో పాటు పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు. అలాగే రాజన్నపేట అంగన్వాడీ కేంద్రంలో కూడా పోషణ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ ఎదుగు విజయ, హెల్పర్ శాంతతో పాటు పిల్లల తల్లులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పిల్లల పోషణ, ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తూ తల్లిదండ్రులకు సూచనలు అందించారు. ద

# శ్రీ భగీరథ మహర్షికి జిల్లా కలెక్టర్ ఘన నివాళి

-జిల్లా సమీకృత కార్యాలయంలో వేడుకలు



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 23, తెలంగాణ పత్రిక

శ్రీ భగీరథ మహర్షి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో గురువారం శ్రీ భగీరథ మహర్షి జయంతి వేడుకలను నిర్వహించగా, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ హాజరయ్యారు. ముందుగా శ్రీ భగీరథ మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో సిరిసిల్ల ఆర్డీఓ వెంకటేశ్వర్లు, బీసీ సంక్షేమ శాఖ అధికారి సౌజన్య, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం, కుల సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# డ్యాన్స్ తరగతులను సద్వినియోగం చేసుకోవాలి

-డ్యాన్స్ మాస్టర్ గిరి యోగేష్



ముధోల్:23ఏప్రిల్(తెలంగాణ పత్రిక)

ఈనెల 26వ తేదీ నుండి ప్రారంభమయ్యే డ్యాన్స్ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని ఓం శ్రీ కళానిలయం డ్యాన్స్ మాస్టర్ గిరి యోగేష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండల కేంద్రమైన ముధోల్ లోని శ్రీ సరస్వతి శిశు మందిర్ ఉన్నత పాఠశాలలో డ్యాన్స్ తరగతులను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ తరగతులు నెల రోజులపాటు క్లాసికల్ భరతనాట్యం, కూచిపూడి, ఫ్లోక్, వెస్ట్రన్ లను నేర్పించడం జరుగుతుందని పేర్కొన్నారు. డ్యాన్స్ తరగతులు కేవలం వినోదం మాత్రమే కాకుండా, శారీరక దృఢత్వాన్ని పెంచుతాయని, సెలవులను సృజనాత్మకంగా మార్చుకోవడానికి సహాయ పడతాయన్నారు. ఆసక్తి గలవారు 89787 50047,90006 54103 నెంబర్లకు సంప్రదించాలని కోరారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో దారుణం శవం పై బంగారం మాయం

**జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 23**



జగిత్యాల పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో దారుణ ఘటన జరిగింది. కొడిమ్యాల మండలం నాచుపల్లి గ్రామానికి చెందిన వృద్ధురాలు అనారోగ్యంతో బాధపడుతుండడంతో బంధువులు ఆమెని తీసుకురాగా పరీక్షించిన వైద్యులు ఐసీయూలో చేర్చినారు. చికిత్స పొందుతూ ఈరోజు వృద్ధురాలు మరణించగా శవాన్ని ఇంటికి తీసుకెళ్లిన బంధువులు వృద్ధురాలి ఒంటిమీద బంగారు కమ్మలు మాయమైన విషయాన్ని గ్రహించి, హాస్పిటల్ సిబ్బందిపై అనుమానం వ్యక్తం చేసి ఆందోళన చేశారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు సీసీ కెమెరాలు పరిశీలించి పూర్తి వివరాలు తెలియజేస్తాము అని అన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల ఫోరం గ్రామ కమిటీ ఎన్నిక



**ఆత్మకూర్ ఏప్రిల్ 23, (తెలంగాణ పత్రిక):**

ఆత్మకూరు మండల కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో గ్రామ కమిటీ ఎన్నికలు నిర్వహించారు. ఈ సమావేశానికి మండల అధ్యక్షుడు ఎండి బాబు మియా అధ్యక్షత వహించగా, గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరుసడ్ల సదానందం మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యమ సమయంలో కీలక పాత్ర పోషించిన కార్యకర్తలను ప్రభుత్వం ఆదుకోవాల్సిన బాధ్యత ఉందని ఆయన పేర్కొన్నారు. ఉద్యమకారులను ఏకం చేసి, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. అనంతరం ఆత్మకూరు గ్రామానికి కొత్త కమిటీని ఎన్నుకున్నట్లు ప్రకటించారు. గ్రామ కమిటీ అధ్యక్షుడిగా భాషబోయిన సాగర్‌ను ఎన్నుకోగా, ఉపాధ్యక్షులుగా పులిచేరు పైడి, పెరుమండ్ల స్వామి, మోతే రాజేందర్, గౌని రాజు గౌడ్ ఎంపికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా మంద రవి బాధ్యతలు చేపట్టగా, కార్యదర్శులుగా తనుగుల సాంబయ్య, పెరుమండ్ల ఇమ్మానియేల్, నాగేల్లి స్వామి నియమితులయ్యారు. సంయుక్త కార్యదర్శిగా పెరుమండ్ల అనిల్ కుమార్‌ను ఎన్నుకున్నారు. కార్యవర్గ సభ్యులుగా జాగిలపు లక్ష్మీనారాయణ, నత్తి దేవేందర్, పెరుమండ్ల కొర్నెల్‌లను ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఎండి బాబు మియా (చిరు), జిల్లా నాయకుడు వంగేటి ప్రభాకర్ తదితరులు పాల్గొని నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు.

## మల్లారెడ్డిపల్లిలో శ్రీ సీతారామాంజనేయ దేవాలయ నూతన కమిటీ ఎన్నిక...



**వీణవంక ప్రతినిధి, ఏప్రిల్ 23( తెలంగాణ పత్రిక).**

వీణవంక మండలం మల్లారెడ్డిపల్లి గ్రామంలో గురువారం శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవస్థాన అభివృద్ధి నూతన కమిటీని భక్తులు సమక్షంలో ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు దేవస్థాన అభివృద్ధి, భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడం, పండుగలను ఘనంగా నిర్వహించడం, ఆలయ పరిరక్షణ అభివృద్ధికి కృషి చేయనున్నారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, యువకులు, భక్తులు కమిటీకి అభినందనలు తెలియజేస్తూ, వారి సేవలు విజయవంతం కావాలని ఆకాంక్షించారు. దేవస్థానం మరింత అభివృద్ధి చెందేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కమిటీ సభ్యులు గ్రామస్తులను కోరారు. శ్రీ సీతారామాంజనేయ ఆలయం కమిటీఅధ్యక్షులుగా రాజోజుల అరుణ అంజయ్య, ఉపాధ్యక్షులుగా మేకల వేణు గోపాల్ రెడ్డి, శనిగరపు శ్రీకాంత్, కొలిపాక రామస్వామి, కార్యదర్శి బండారి రవి పటేల్, ప్రచార కార్యదర్శిగామేకల కొండల్ రెడ్డి, ముద్దసాని శ్రీనివాస్, కోశాధికారిగా మోరె శ్రీనివాస్, గౌరవ అధ్యక్షులుగా సంది సమ్మిరెడ్డి (మాజీ సర్పంచ్), మందాటి లక్ష్మారెడ్డి లను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొలిపాక రజిత శ్రీనివాస్ అధ్యక్షతన గ్రామ ఉపసర్పంచ్ అర్సం శ్రీనివాస్, వార్డు మెంబర్లు, ప్రజలు, గోనెల పెద్దులు, కర్ణ కంటి శంకర్ రెడ్డి, కనకం కుమార్ స్వామి, కర్రె శ్రీనివాస్, పూదరి రమేష్, నిమ్మల రాజయ్య, రాయవేని తిరుపతి, ముద్దసాని శ్రీను, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## వినోద్ కుమార్ కుటుంబానికి అండగా నిలిచిన టెన్త్,ఇంటర్, డిగ్రీ మిత్ర బృందం

**-స్నేహితుని కుటుంబానికి రూ 70,300 ల ఆర్థిక సహాయం అందజేత..**

**వీణవంక ప్రతినిధి, ఏప్రిల్ 23( తెలంగాణ పత్రిక).**



వీణవంక మండలం నర్సింగాపూర్ గ్రామానికి చెందిన దాసారపు వినోద్ కుమార్ ఇటీవల కాలంలో గుండెపోటు కారణంతో మరణించడం జరిగింది వినోద్ కుమార్ వారి కుటుంబంలో ఇప్పటికే మూడు సంవత్సరాల క్రితం వారి నాన్న చనిపోగా,సంవత్సరం క్రితం వారి తమ్ముడు చనిపోగా, ఇటీవల వినోద్ కుమార్ మృతితో వారి కుటుంబం తీరని లోటు ఏర్పడింది. గర్భిణీతో వున్నా వినోద్ కుమార్ భార్య మూడు సంవత్సరాల పాప ఉన్నారు. మృతుడి మరణం వారి కుటుంబానికి తీవ్ర శోకసంద్రంలో ముంచేసింది చిన్న వయస్సులో నర్సింగాపురం గ్రామంలో తన మృతితో తీవ్ర విచారణను కలిగించింది. గురువారం దాసరపు వినోద్ కుమార్ తో చదివిన 2008-09 పదోవ తరగతి వీణవంక ప్రభుత్వ పాఠశాల బ్యాచ్ 21,000 రూపాయలు. 2009-11, ప్రభుత్వ ఇంటర్మీడియట్ కాలేజ్ వీణవంక మిత్రులు రూ.31,300 లు,2011-2014 సాయిరాం డిగ్రీ కాలేజ్ జమ్మికుంట మిత్రులు రూ 18000 లు, మొత్తంగా 70,300/- రూపాయలను వినోద్ కుమార్ వారి కూతురు భవిష్యత్తు విద్య కోసం బ్యాంకులో ఫిక్స్ డిపాజిట్ చేయాలని స్నేహితులు వారి కుటుంబంతో మాట్లాడి నిర్ణయం తీసుకున్నారు. తోటి మిత్రులు గొప్ప మనసుతో ముందుకు వచ్చారు. వారి కుటుంబానికి స్నేహితులందరూ అండగా ఉంటామని చెప్పి వారి కుటుంబాన్ని ఓదార్చారు. స్థానిక రాజకీయ నాయకులు వారి కుటుంబాన్ని పరామర్శించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా వచ్చే పథకాలను వారి కుటుంబానికి ఆర్థిక సాయం చేయాలి. ఇంకా ఎవరైనా దాతలు వారి కుటుంబానికి ఆర్థిక సాయం అందించాలని మిత్రులు కోరారు. ఆర్థిక సహాయం చేయాలని దాతలు ఎవరైనా ఉంటే ఈ నెంబర్స్ ఫోన్ పే 7702348954, 99666 06032 నెంబర్స్ ద్వారా ఆర్థిక సహాయాన్ని అందించగలరని వారి కుటుంబం కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాళ్లపెల్లి కుమారస్వామి, ఓరెం అభిషేక్, మోటం అజయ్, తొట్ల రాకేష్, బొంగోని అనిల్, గొట్టే సాగర్, ఎండి యాసిన్, వడ్డేపల్లి శ్రీకాంత్, భోగం సీజన్, అంబాల రాకేష్, నదునూరి అనిల్, పూర్ణచందర్ తదితరులు పాల్గొన్నారు.

# సిరిసిల్లలో ఈదురుగాలుల బీభత్సం





**-గాంధీనగర్‌లో కూలిన గోడ, ఆరుగురికి గాయాలు**
**-ఇద్దరి పరిస్థితి విషమం.. కరీంనగర్ ఆసుపత్రికి తరలింపు**
**-రోడ్లపైకి ఎగిరిపడిన రేకులు, నేలకూలిన భారీ వృక్షాలు**

**సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 23, తెలంగాణ పత్రిక**

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఈదురుగాలులతో కూడిన అకాల వర్షం బీభత్సం సృష్టించింది. అకస్మాత్తుగా వాతావరణం మారిపోయి విరుచుకుపడిన ప్రచండ గాలుల ధాటికి పట్టణంలో భారీ నష్టం వాటిల్లగా, జనజీవనం పూర్తిగా అస్తవ్యస్తమైంది. స్థానిక గాంధీ నగర్ పరిధిలో ఈదురుగాలుల తీవ్రతకు ఓ గోడ ఒక్కసారిగా కుప్పకూలింది. ఈ దుర్ఘటనలో ఆరుగురు వ్యక్తులకు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను వెంటనే స్థానిక ఆసుపత్రికి తరలించగా.. వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా మారడంతో మెరుగైన వైద్యం కోసం హుటాహుటిన కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు. మరోవైపు గాలి తీవ్రతకు జిల్లా కేంద్రంలోని ప్రధాన రహదారులపై భారీ కటౌట్లు, గేట్లు, ఫ్లెక్సీలు గాలికి కొట్టుకొచ్చి ఎక్కడికక్కడ రోడ్ల మధ్యలో పడిపోయాయి. ముఖ్యంగా సిరిసిల్ల బైపాస్ రోడ్డు పరిసర ప్రాంతాల్లో గాలివాన ధాటికి ఇనుప షెడ్ల రేకులు గాల్లోకి ఎగిరి రోడ్డుపై పడటంతో వాహనదారులు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. ఉధృతమైన గాలులకు పలు చోట్ల వృక్షాలు సమూలంగా నేలకూలగా, మరికొన్ని చోట్ల భారీ చెట్ల కొమ్మలు విరిగి రోడ్లపై పడ్డాయి. రహదారులపై అడ్డంగా భారీ వృక్షాలు, రేకులు పడిపోవడంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. విద్యుత్ తీగలపై చెట్ల కొమ్మలు పడటంతో పట్టణంలోని పలు కాలనీల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయి అంధకారం నెలకొంది. మున్సిపల్, విపత్తు నిర్వహణ అధికారులు తక్షణమే స్పందించి సహాయక చర్యలు చేపట్టారు. రోడ్లపై అడ్డంగా ఉన్న చెట్లను, శిథిలాలను తొలగించి రాకపోకలను పునరుద్ధరించే పనులను ముమ్మరం చేశారు.

## ఆర్టీసీ కార్మికుల హామీలు అమలు చేసి సమ్మె విరమింప చేయాలి: సిపిఎం డిమాండ్

**సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 23, తెలంగాణ పత్రిక**



ఆర్టీసీ కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేసి, వారి సమస్యలను పరిష్కరించడం ద్వారా సమ్మెను విరమింప చేయాలని సిపిఎం పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోడం రమణ డిమాండ్ చేశారు. నిన్నటి నుండి ఆర్టీసీ కార్మికులు జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన సమ్మె రెండో రోజుకు చేరుకున్న సందర్భంగా సిరిసిల్ల కొత్త బస్టాండ్‌లో ఏర్పాటు చేసిన సమ్మె దీక్షా శిబిరాన్ని కోడం రమణ, జిల్లా కమిటీ సభ్యులు అన్నల్దాస్ గణేష్, నాయకులు గడ్డం రాజశేఖర్ సందర్శించి తమ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం మరియు ప్రజల మధ్య వారధిగా నిలుస్తూ ప్రతిరోజూ లక్షలాది ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చుతున్న ఆర్టీసీ కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడం అన్యాయమని విమర్శించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం విజయవంతం కావడంలో ఆర్టీసీ కార్మికుల పాత్ర కీలకమని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కార్మికులు తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం సమ్మె నోటీసులు ఇచ్చినప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడంతో తప్పనిసరి పరిస్థితుల్లోనే సమ్మెకు దిగాల్సి వచ్చిందన్నారు. కార్మికులు చట్టబద్ధంగా చేపట్టిన ఈ సమ్మెను అణచివేయడానికి ప్రభుత్వం నిర్బంధాలు విధించడం తగదని పేర్కొన్నారు. ప్రభుత్వం ఎన్ని నిర్బంధాలు చేసినా, తమ డిమాండ్లు నెరవేర్చే వరకు ఆర్టీసీ కార్మికులు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఆర్టీసీ కార్మికుల సమ్మెకు సిపిఎం సంపూర్ణ మద్దతు ఉంటుందని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ కార్మికుల జేఏసీ చైర్మన్ బానయ్యతో పాటు పెద్ద ఎత్తున కార్మికులు పాల్గొన్నారు.

## మేడే కార్యక్రమాన్ని విజయవంతం చేయండి: సిఐటియు పిలుపు

**సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 23, తెలంగాణ పత్రిక**



కార్మిక వర్గం, కష్టజీవుల హక్కుల దినోత్సవమైన “మేడే” కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించి విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి గురిజాల శ్రీధర్ పిలుపునిచ్చారు. బోయినపల్లి మండలం దేశాయిపల్లి గ్రామంలోని రత్నంపేట హమాలి కార్మికుల ఆధ్వర్యంలో మే 1న నిర్వహించనున్న ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 140 సంవత్సరాల క్రితం కార్మికులు వెట్టి చాకిరి నిర్మూలన, కనీస హక్కుల సాధన కోసం సాగించిన వీరోచిత పోరాటాల ఫలితంగానే కార్మికులకు కొన్ని హక్కులు లభించాయని గుర్తుచేశారు. ఆ పోరాటాల్లో అమరులైన వారి త్యాగాలను స్మరించుకుంటూ ప్రతి ఏడాది మే 1న ప్రపంచవ్యాప్తంగా మేడే జరుపుకుంటారని తెలిపారు. మండల కేంద్రంలో నిర్వహించనున్న మేడే కార్యక్రమానికి అన్ని రంగాల కార్మికులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లు కార్మిక హక్కులను హరించే విధంగా ఉన్నాయని, 8 గంటల పని విధానాన్ని దెబ్బతీసే చర్యలు తీసుకుంటోందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా కార్మికులకు ఇచ్చిన వేతనాల పెంపు, ఉద్యోగ భద్రత వంటి హామీలను అమలు చేయకపోవడం బాధాకరమన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటిస్తూ మేడే స్ఫూర్తితో కార్మికులు తమ హక్కుల సాధన కోసం ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. మే 1న బోయినపల్లి మండల కేంద్రంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించనున్నందున వ్యాపారులు, ప్రజాప్రతినిధులు ఆర్థిక సహాయం అందించి కార్యక్రమ విజయవంతానికి తోడ్పడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు కుడుకల గిరిబాబు, రత్నంపేట హమాలి సంఘం అధ్యక్షులు గడ్డి మహిపాల్, కుంభం రవి, గడ్డి శ్రీకాంత్, గొండ మురళి, గడ్డి అనిల్, ఇటిక్యాల వీరేశం, చంద్రకాంత్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# పోషణ్ పక్వాడ ముగింపు కార్యక్రమం



**-పాల్గొన్న సిడిపిఓ మమత, 11వ వార్డు కౌన్సిలర్ దేవేందర్ నాయక్.**

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 23

టిఆర్ నగర్ అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్షం ముగింపు కార్యక్రమం సిడిపిఓ మమత ఆధ్వర్యంలో, 11వ వార్డు కౌన్సిలర్ శ్రీ దేవేందర్ నాయక్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మమత మాట్లాడుతూ 8వ పోషణ పక్షం థీమ్స్ 5 అంశాలైన ఫీడింగ్ ప్రాక్టీస్,ఎర్లీ స్టిములేషన్,ప్లే బేస్డ్ ఎడ్యుకేషన్, కమ్యూనిటీ ఇన్వాల్వ్మెంట్, మొబైల్ ఫోన్ వినియోగం అంశాలపై అవగాహన కల్పించారు. ప్రతి స్త్రీ గర్భిణీ అయినప్పటి నుంచి అంగన్వాడీ కేంద్రంలో నమోదు చేయించడంతో పాటు అంగన్వాడి కేంద్రాల నుంచి అందించే విటమిన్స్ తో కూడిన పాలు, ఉడికించిన గుడ్డు, పోర్టిఫైడ్ బియ్యంతో తో చేసిన అన్నం, కూరగాయలతో కలిపి వండిన పప్పు, అంగన్వాడి కేంద్రం కి వచ్చి ప్రతిరోజు భోజనం చేయాలని, ఔషధాలు ఏ విధంగా రోజు వేసుకుంటారో అదేవిధంగా అంగన్వాడి కేంద్రం నుంచి ఇచ్చే భోజనాన్ని కూడా తినాలని తెలిపారు. అంగన్వాడీ టీచర్ ద్వారా సూచనలు సలహాలు పొందడంతో పాటు డెలివరీ అయిన గంటలోపు బిడ్డకు ముర్రుపాలు పట్టించడం, ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే తాగించడం, ఏడవ నెల నుంచి అనుబంధ పోషకాహారాన్ని తినిపించడం,అంగన్వాడీ కేంద్రం ద్వారా 2.5 కిలో గ్రాముల బాలామృతం ,నెలకి 16 గుడ్లు తప్పనిసరిగా పిల్లలకు తినిపించాలని, ఈ విధంగా తల్లులు క్రమం తప్పకుండా పోషకాహారాన్ని అందించినట్లయితే పిల్లలు వారు వయసుకి తగ్గ బరువు ఎత్తు తో ఉంటారని, ప్రీస్కూల్ వయసు పిల్లల్ని ప్రీస్కూల్ కార్యక్రమాలకి అంగన్వాడీ కేంద్రంకి పంపినట్లయితే వారు మంచి అలవాట్లు, సంభాషణ, ఆట, పాట, కథ, సృజనాత్మక సంసిద్ధత, శాస్త్రీయ పరిజ్ఞానం ద్వారా మానసికంగా, శారీరకంగా, ఎదుగుదలకు తోడ్పడుతుందని, పిల్లలకు ఎట్టి పరిస్థితుల్లోనూ సెల్ ఫోన్ వాడకాన్ని అలవాటు చేయరాదని తెలియజేయడం జరిగింది. వార్డ్ కౌన్సిలర్ దేవేందర్ నాయక్ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వ అందించే సేవలను లబ్ధిదారులైన గర్భిణీలు, బాలింతలు, పిల్లలు తప్పనిసరిగా సద్వినియోగం చేసుకోవాలని, ప్రీస్కూల్ కార్యక్రమాలకు పిల్లలను ప్రతిరోజు హాజరయ్యేలా చూడాలని తెలిపారు. అంగన్వాడి కేంద్ర ప్రీస్కూల్ పిల్లలతో ఈసీసీఈ గ్రాడ్యుయేషన్ డే, అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. అంగన్వాడి టీచర్ వనిత ప్రీ స్కూల్ పిల్లలకి మొదటి, రెండవ ,మూడవ ర్యాంకులుగా టిఫిన్ బాక్స్ లను గిఫ్ట్ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సిడిపిఓ మమత,వార్డు కౌన్సిలర్ దేవేందర్ నాయక్, సూపర్వైజర్ లావణ్య, అంగన్వాడీ టీచర్స్ వనిత, రజిత, వసంత, ఆయా మౌనిక, ఆశ వర్కర్స్ మంజుల ,జయ,లలిత, గర్భిణీలు, బాలింతలు, తల్లులు, పిల్లలు ,గ్రామస్తులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ వ్యాప్తంగా మొక్కజొన్న రైతుల నిరసన రైతులకు మద్దతు తెలిపిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి







**-మొక్కజొన్న కొనుగోలు మీద రాష్ట్ర ప్రభుత్వం జీవో ఇప్పటివరకు విడుదల చేయలేదు**
**-మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి**
**-ఆనాడు నేను శాసనసభ్యులుగా ఉన్నప్పుడు 42 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశాను.**
**-ఈనాడు 6 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు**
**-రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా నర్సంపేటలో లక్షల మెట్రిక్ టన్నుల గోదాములు ఉన్నాయి**
**-పంటలకు సంబంధించిన గోదాములను గుర్తించే సోయలేదు కాంగ్రెస్ ప్రభుత్వానికి**
**-కాంట్రాక్టు పనుల మీద ఉన్నటువంటి సోయి రైతంగం పండించే పంటల మీద నర్సంపేటలో ఉన్న ఎమ్మెల్యేకు లేదని ఎద్దేవ చేశారు**

నర్సంపేట ఏప్రిల్ 23 తెలంగాణ పత్రిక

మొక్కజొన్న రైతులకు మద్దతుగా నర్సంపేట ,దుగ్గొండి నెక్కొండ వ్యవసాయ మార్కెట్ లలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమాల్లో పాల్గొన్న నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి .....ఈ సందర్భంగా మాట్లాడుతూ......మొక్కజొన్న పంటకొనుగోలు మీద కాంగ్రెస్ ప్రభుత్వానికి శ్రద్ధ లేదు,మక్కాజొన్నా రైతులను రోడ్లపైన వదిలేశారు, రైతు నిలదీస్తారని చెప్పి కాంగ్రెస్ పార్టీ మంత్రులు ఎమ్మెల్యేలు, మండలానికి ఒక సెంటర్ మాత్రమే ప్రారంభిస్తున్నట్టు ఫోటోలకు ఫోజులిస్తూ నిప్పుల మీద నీళ్లు చల్లినట్టు ప్రయత్నం చేశారు, ప్రభుత్వ మొక్కజొన్న కొనుగోలు క్వింటాలకు 2400 రూపాయలు మద్దతు దరా చెల్లిస్తామని చెప్పగానే ప్రైవేటు ట్రేడర్స్ వారు కూడా ధర పెంచుతారూ అనుకున్నది,ఇప్పుడు రైతులను ప్రభుత్వం పట్టించుకోకుండా చిల్లర ప్రయత్నాలు చేస్తుంది. కొనుగోలు విషయంలో ఎన్ని టన్నులు కొనుగోలు చేశారో దిగుబడి ఎన్ని లక్షల టన్నులు వస్తుందో, ప్రభుత్వానికి ఇప్పటికీ అంచనా లేదు, కొనుగోలు చేసినటువంటి పంటను ఎక్కడ గోదాములలో ఉంచుతారు కూడా తెలియడం లేదు...మొక్కజొన్న కొనుగోలు మీద రాష్ట్ర ప్రభుత్వము ,రేవంత్ రెడ్డి జీవో ఈ నిమిషానికి విడుదల చేయలేదు, ఈ జిల్లా మంత్రులైన సీతక్క కొండ సురేఖ , జీవో విడుదల చేయకుండా ఆలస్యం చేస్తున్నారు కొనుగోలు విషయంలో మీ ఉద్దేశం ఏమిటి అంటే రైతులను ముంచడమే రైతుల తిరగబడితే మీరు ప్రజలలో తిరగలేరు కొనుగోలు కేంద్రాలు మీరు ప్రారంభించి నెలరోజులు అవుతుంది.గిరిజన మహిళ రైతులు , దళిత రైతులు బలహీనవర్గాలు, నెలరోజుల నుండి 45డిగ్రీల ఎండలో మాడిపోతున్నారు సిగ్గు అనిపిస్తే లేదా ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి జిల్లా కలెక్టర్ మీ పనితీరు మార్చుకోండి, మార్కెట్ అధికారులారా మొక్క జొన్న పంటను కొనుగోలు చేస్తే చేస్తామని చెప్పాలే లేదా చేయమని చెప్పాలే ..ఎకరానికి 26 కింటల్లోపే మొక్కజొన్న పంట కొనుగోలు చేస్తారంట నర్సంపేట నియోజకవర్గం లో వరంగల్ జిల్లాలో సారవంతమైన భూములలో 45 క్వింటాళ్ల దిగుబడి వచ్చింది .26 క్వింటాళ్లు మీరు కొంటే మిగతా 19 వింటాలు కాంగ్రెస్ పార్టీ , ఎమ్మెల్యే దొంతి మాధవ్ రెడ్డి గారు మీరే కొనాలి, కొనుగోలు కేంద్రాలు ప్రారంభించినప్పుడు సోయి ఉండాలి కదా 45 డిగ్రీల ఎండలో రైతులను రోడ్డుపైకి లాగినారు నెలరోజులుగా మొక్కజొన్న రైతును ఇబ్బంది పెడుతున్నారు, ఆనాడు కెసిఆర్ ప్రభుత్వం ఉన్నప్పుడు రైతుకు అందుబాటులో కాంటాలు ఉన్నాయి, ప్రతి మండలానికి ఆరు ఏడు చోట్ల కాంటాలు పెట్టించాము ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఎమ్మెల్యే దొంతి మాధ రెడ్డి కాంట్రాక్టులు, కమిషన్లు, బిల్లులలో కలిసిపోతున్నారు..కాంట్రాక్టు పనుల మీద ఉన్నటువంటి సోయి రైతంగం పండించే పంటల మీద ఎందుకు లేదు నర్సంపేట నియోజకవర్గం లో మీరు చెప్పిన ప్రకటన ప్రకారమే 85000 వేల పంట మొక్కజొన్న ఉంది, అత్యధిక మొక్కజొన్న పంట తెలంగాణ రాష్ట్రంలో వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం లోనే ఉంది, పంటకు సంబంధించిన గోదాములను గుర్తించే సోయలేదు కాంగ్రెస్ ప్రభుత్వంనికి నియోజకవర్గ ప్రతి మండలంలో పదివేల మెట్రో టన్నుల గోదాములు కట్టించాము కెసిఆర్ గారి ప్రభుత్వంలో అధికారుల సోయలేదా, రాష్ట్రంలో ఇక్కడ లేని విధంగా నర్సంపేట నియోజకవర్గంలో లక్ష మెట్రిక్ టన్నుల గోదాములు ఉన్నవి, గోదాముల పైన సమీక్ష లేదు, మొక్కజొన్న రైతులు ఎక్కడికి అక్కడ నెల రోజుల నుండి ఎదురు చూస్తూ ఉంటే ఎందుకు సోయి లేదు ఆలోచన చేయాలి రైతుల కూడా మొక్కజొన్న పంటను 2400 రూపాయలకు ప్రభుత్వమే కొనాలి, దొంతి మాధవ రెడ్డి గారు పేజి నెంబర్ 8లో ఎన్నికల మేనిఫెస్టో లో మొక్కజొన్న పంటకు 270 రూపాయల బోనస్ ఇస్తామని చెప్పారు మీకు సోయన్నదా, బోనస్ ఎగ్గొట్టారు కనీసం 2400 రూపాయల మద్ద ధర దిక్కులేదు బయట 1700 నుండి 1800 మధ్య రేటు ఉన్నది ప్రతి ఒక్క మొక్కజొన్న రైతు 600, 700 రూపాయలు నష్టపోతున్నారు, నర్సంపేట నియోజకవర్గం లో 90 వేల మొక్కజొన్న పంట ఉంటే 360000 టన్నుల మొక్కజొన్న పంట నర్సంపేట నియోజకవర్గం లో దిగుబడి వస్తున్నది, రైతులు ప్రైవేట్ కు అమ్ముకున్న కూడా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమే బాధ్యత వహించాలి, క్వింటాకు 12 వేల రూపాయలు మొక్కజొన్న రైతులు నష్టపోతున్నారు ,రైతులకు చెల్లించాలి,మండలానికి ఒక్క మొక్కజొన్న కొనుగోలు కేంద్రం సెంటర్ పెట్టడానికి సిగ్గనిపియ్యాలి ఆనాడు నేను శాసనసభ్యుడు ఉన్నప్పుడు నలభై రెండు సెంటర్లు మొక్కజొన్న కేంద్రాలకు కేవలం నర్సంపేట నియోజకవర్గం లో పెట్టి కొనుగోలు చేసి ప్రతి క్వింటాకు మద్దతు ధర అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పలు గ్రామాల ప్రజా ప్రతినిధులు, మాజీ ఆర్ఎస్ఎస్ స్టేట్ డైరెక్టర్ రాయిడి రవీందర్ రెడ్డి, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, నర్సంపేట వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ పొన్నం మొగిలి,దుగ్గొండి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సుకిని రాజేశ్వరరావు, నియోజకవర్గ కోఆర్డినేటర్ శానబోయిన రాజ్ కుమార్, నర్సంపేట దుగ్గొండి నెక్కొండ మండల పార్టీ అధ్యక్షులు ,జిల్లా నాయకులు ,నియోజకవర్గ నాయకులు, క్లస్టర్ బాధ్యులు, మాజీ ఎంపీపీ లు, మాజీ జెడ్పిటిసిలు, మండల పార్టీ నాయకులు, పార్టీ బాధ్యులు, ముఖ్య నాయకులు, కౌన్సిలర్స్ మాజీ సర్పంచ్లు, మాజీ ఎంపీటీసీలు, అనుబంధ సంఘాల నాయకులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నార.

## నెహ్రూ నగర్ పాఠశాలలో ఘనంగా తల్లిదండ్రులు--ఉపాధ్యాయుల సమావేశం



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 23, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల కేంద్రంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, నెహ్రూ నగర్‌లో గురువారం ఉదయం 10 గంటలకు తల్లిదండ్రులు--ఉపాధ్యాయుల సమావేశం (PTM) ప్రధానోపాధ్యాయులు వాసాల హరిప్రసాద్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో అందిస్తున్న సౌకర్యాలు, విద్యా ప్రమాణాలపై ప్రధానోపాధ్యాయులు వివరించారు.ఈ సమావేశంలో ఉపాధ్యాయులు నందిని, లావణ్య, వేద ప్రకాష్ జోషి, లక్ష్మీనరసింహస్వామి మాట్లాడుతూ ఎండాకాలంలో విద్యార్థులు వడదెబ్బకు గురికాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అలాగే వేసవి సెలవులను సద్వినియోగం చేసుకుంటూ డ్రాయింగ్, కథలు చదవడం, డాన్స్, క్రాఫ్ట్ వంటి అంశాలలో నైపుణ్యాలు అభివృద్ధి చేసుకోవాలని విద్యార్థులకు మార్గదర్శనం చేశారు.స్థానిక కౌన్సిలర్ దూరం దూడం రజని శ్రీనివాస్ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని కోరారు.తల్లిదండ్రులు మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థుల అభ్యసన సామర్థ్యం మెరుగ్గా ఉందని, ఉపాధ్యాయుల కృషి ప్రశంసనీయమని అభిప్రాయపడ్డారు. అనంతరం విద్యార్థులందరికీ ప్రగతి పత్రాలు పంపిణీ చేశారు.

## ఉదయాన్నే పనులను చేసుకోవాలి



ముధోల్:23ఏప్రిల్(తెలంగాణ పత్రిక)

ఉపాధి హామీ కూలీలు పనులకు ఉదయాన్నే త్వరితగతిన పూర్తి చేసుకోవాలని ఎంపీడీవో చంద్రశేఖర్ అన్నారు. గురువారం మండలంలోని రాంటెక్ గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఆయన పరిశీలించారు. కూలీలు ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున పనులకు తొందరగా హాజరు కావాలన్నారు. హరితహారం పథకంలో భాగంగా గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో చేపడుతున్న మొక్కలకు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ సిద్ధం చేయాలని సిబ్బందికి తెలిపారు. గ్రామంలోని పారిశుద్ధ్య పనులు, నిర్మాణంలో ఉన్న జిపి బిల్డింగ్ ను పరిశీలించారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున కూలీలకు సర్పంచ్ ఆత్మ స్వరూప్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఏపీవో శిరీష, హౌసింగ్ ఏఈ మనోజ్,గ్రామస్తులు పాల్గొన్నారు.ద

## ఎట్టకేలకు వీణవంక వెంకన్న పుష్కరిణికి మోక్షం..

**-జెసిపి సహాయంతో శుభ్రపరచిన శ్రీనివాస భక్తులు, గ్రామస్తులు..**



వీణవంక ప్రతినిధి, ఏప్రిల్ 23 ( తెలంగాణ పత్రిక).

వీణవంక మండల కేంద్రంలో అతి పురాతన ప్రాచీన వైష్ణవ దేవాలయంగా ప్రసిద్ధిగాంచిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయ సమీపాన ఉన్నటువంటి, వెంకన్న పుష్కరణికి ఎట్టకేలకు బుధవారం పుష్కరిణి చుట్టూ చెట్లు తొలగించుటకు మోక్షం కలిగింది. బ్రహ్మోత్సవాల భాగంగా బుధవారం జెసిబి సహాయంతో వెంకన్న భక్తులు, గ్రామస్తులు పుష్కరిణిని చుట్టూ చెట్లు తొలగించారు. అనంతరం భక్తులు మాట్లాడుతూ.. శ్రీవారి సేవ పూర్వజన్మ సుకృతమని, కలియుగ భగవంతుని సేవలో గ్రామ ప్రజలందరూ భాగస్వాములు కావాలని, వీణవంక వెంకన్న బ్రహ్మోత్సవాలలో గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని, వెంకన్న పుష్కరిణిని మరింత శుభ్రంగా చేసి, పుష్కరిణిని మరో జలయజ్ఞంగా మార్చాలని భక్తులకు పిలుపునిచ్చారు.

# వీణవంక లో ఐదు నిమిషాల

## చిరుజల్లులకు ఆగమైన అన్నదాతలు...

-ధాన్యం కుప్పలపై పరదాలు కప్పిన రైతులు...



వీణవంక ప్రతినిధి, ఏప్రిల్ 23 ( తెలంగాణ పత్రిక).

వీణవంక మండల కేంద్రంలో గురువారం సాయంత్రం పడిన ఐదు నిమిషాల చిరుజల్లులకు అన్నదాతలు ఆగమయ్యారు. సాయంత్రం సమయాన వాతావరణం ఒక్కసారిగా చల్లబడి, ఉరుములతో కూడిన చిరుజల్లులు పడటంతో కల్లాలలో ఆరబెట్టిన వరి ధాన్యాన్ని వర్షం నుండి కాపాడుకోవడానికి పరదాలతో కల్లాల కాడికి చేరుకొని, వర్ధానాన్ని కుప్పలుగా చేసి,పర్దాలు కప్పి ఊపిరి పీల్చుకున్నారు.

# ఆర్టీసీ కార్మికుల అరెస్టు తగదు



పాపన్నపేట, ప్రతినిధి ఏప్రిల్ 23:(తెలంగాణ పత్రిక)

ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించమని సమ్మె చేస్తుంటే ప్రభుత్వం కక్షపూరితంగా తాత్కాలిక ఏర్పాటు చేసి బస్సులు నడపడం సరి అయినది కాదని ఆర్టీసీ కార్మికులు నర్సింలు , సర్వన్,. జేవి రావు అన్నారు... గురువారం నాడు మెదక్ డిపో వద్ద ధర్నా చేస్తున్న కార్మికులను పాపన్నపేట పోలీస్ స్టేషన్ కు తరలించారు.. పాపన్నపేట పోలీస్ స్టేషన్ నుండి మీడియాతో వారు చరవాణిలో మాట్లాడుతూ రెండవ రోజు శాంతియుతంగా సమ్మె చేస్తుంటే అక్రమంగా అరెస్ట్ చేసి పాపన్నపేట పోలీస్ స్టేషన్ కు తరలించడం సబబు కాదన్నారు.. ప్రభుత్వం ఇప్పటికైనా ఈ తాత్కాలికమైన ఆలోచనను విరమించుకొని ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారం వైపు మొగ్గు చూపాలన్నారు.ఆర్టీసీని వెంటనే ప్రభుత్వంలో విలీనం చేయాలన్నారు.. అరెస్ట్ అయిన వారిలో పడిగ నరసింహులు j.v రావు ప్రభాకర్. సంధ్యారాణి. నాగమణి . కూచన్ పల్లి వెంకటేశం.శేఖర్ గౌడ్ .బాలయ్య. బిక్షపతి. దేవేందర్ గౌడ్. బాబూలాల్. ర్యాలమడుగు శ్రీనివాస్. మంబోజిపల్లి శ్రీనివాస్. కుర్తివాడ యాదగిరి. తదితరులు ఉన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన

-మాజీ డిప్యూటీ స్పీకర్ యం.పద్మ దేవేందర్ రెడ్డి



పాపన్నపేట, ప్రతినిధి ఏప్రిల్ 23:(తెలంగాణ పత్రిక)

పాపన్నపేట మండలం నాయకులు కోడపాక గ్రామానికి చెందిన బెజుగం శంకర్ గుప్తా కుమార్తె శ్రావణి వివాహం శ్రీమాన్ తో మెదక్ జిల్లా కేంద్రంలోని వినాయక కన్వెన్షన్ హాల్లో అంగరంగ వైభవంగా జరిగింది.ఈ వివాహానికి మాజీ డిప్యూటీ స్పీకర్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు ఎం పద్మ దేవేందర్ రెడ్డి,పార్టీ శ్రేణులతో కలసి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.వీరి వెంట పాపన్నపేట మండల మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు కుమ్మరి. జగన్,కొడపాక సర్పంచ్ కాశీనాథ్ రావు, ఆరెపల్లి మాజీ సర్పంచ్ శ్రీనాథ్ రావు, నాయకులు సోములు, వెంకటేశం,రఘు,లింగా రెడ్డి,పాపన్నపేట మండల నాయకులు మాజీ సర్పంచ్ లు తదితరులు ఉన్నారు.

## ఇటీవల కురిసిన వడగండ్ల వానకు పంటనష్టం ఇవ్వాలి



భికనూరు ఏప్రిల్ 23 (తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)

మండల కేంద్రంలో ఇటీవల కురిసిన వడగండ్ల వానలకు పంట నష్టం జరగడంతో బాధిత రైతులు ఈరోజు ప్రభుత్వసలహాదారులు మహమ్మద్ షబ్బీర్అలీని కలిసి, తమని ప్రభుత్వం తరఫున ఆదుకోవాలని కోరడంతో తక్షణమే స్పందించి రాష్ట్రవ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో ఫోన్లో మాట్లాడి, జిల్లాలో ఇటీవల కురిసిన వడగండ్ల వానకు వరిపంట పంటనష్టం గురించి వివరించారు, రైతులను ఆదుకోవాలి అని కోరడం జరిగింది,మంత్రి తుమ్మల మాట్లాడుతూ క్యాబినెట్ మీటింగ్లో మాట్లాడి సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు, ఈక్రమంలో టీ.పీ.సీ.సీ రాష్ట్ర కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బల్యాల సుదర్శన్,ఉపసర్పంచ్ దుంపల మోహన్ రెడ్డి,లింబాద్రి,దయాకర్ రెడ్డి,రామచంద్రం,రవి తదితరులు పాల్గొన్నారు.

# విద్య, వైద్యం, గ్రామీణాభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది










-ప్రతి విద్యార్థి ఉన్నత స్థాయికి చేరేలా సకల సదుపాయాలు కల్పిస్తున్నాం.

-మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి.

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఏప్రిల్ 23

మణుగూరు మండలం లంక మల్లారం గ్రామంలో గురువారం రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి భద్రాచలం ఐటీడీఏ పరిధిలోని బీటీ రహదారి పనులకు శంకుస్థాపన చేసి, టీటీఆర్జేసీ బాలికల డార్మెటరీ హాల్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పినపాక శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు, భద్రాచలం శాసన సభ్యులు తెల్లం వెంకటరావు, జిల్లా కలెక్టర్ అంకిత్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, ఐటీడీఏ పీవో రాహుల్, భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమానికి ముందుగా రూ.1 కోటి అంచనా వ్యయంతో ప్రధాన బీటీ రహదారి నుండి పాఠశాల వరకు అప్రోచ్ బీటీ రహదారి నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత విద్యా రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ఇటీవలే రూ.2 కోట్లు 70 లక్షల వ్యయంతో బాలికల వసతి గృహాన్ని ప్రారంభించామని పేర్కొన్నారు. పేదవారి పిల్లలు కూడా ధనికుల పిల్లలతో సమానంగా చదువుకోవాలని ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రభుత్వ పాఠశాలలు రెసిడెన్షియల్ విద్యాసంస్థలను ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. విద్య పట్ల ప్రభుత్వం చూపుతున్న నిబద్ధతకు అనేక నిదర్శనాలు ఉన్నాయని వివరించారు. పేద కుటుంబాలకు చెందిన పిల్లలు కూడా మంచి ఆహారం తీసుకుంటూ, మెరుగైన విద్యను అభ్యసించాలనే ఆశయంతో ప్రభుత్వం హాస్టళ్లలో ఉన్న బాలబాలికలకు నాణ్యమైన భోజనాన్ని అందిస్తోందన్నారు. ఇంటి వద్ద తల్లులు చేసే వంటల రుచిని గుర్తు చేసేలా పోషకాహారంతో కూడిన మెనూను అమలు చేస్తున్నామని తెలిపారు. ప్రతి రోజూ అందించే ఆహారం విషయమై స్పష్టమైన ప్రణాళికతో హాస్టళ్లలో సకల సౌకర్యాలు కల్పిస్తూ విద్యార్థుల అభివృద్ధికి కృషి చేస్తున్నామని చెప్పారు. ఈ ప్రభుత్వం పేద విద్యార్థుల భవిష్యత్తుపై పూర్తి విశ్వాసంతో ఉందని, వారు తమ కాళ్ల మీద నిలబడి దేశాన్ని, ప్రపంచాన్ని శాసించే స్థాయికి ఎదగగలరని నమ్ముతున్నామని పేర్కొన్నారు. ఆర్థిక పరిస్థితుల కారణంగా ఎవరికీ చదువు ఆగిపోకుండా అన్ని వసతులు కల్పిస్తున్నామని చెప్పారు. పేదవారి పిల్లలు కూడా కార్పొరేట్ స్థాయి విద్యను పొందేలా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. విద్యతో పాటు నైపుణ్యాభివృద్ధికి కూడా ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ప్రతి నియోజకవర్గంలో సుమారు రూ.65 కోట్ల వ్యయంతో ఏ టీ సి కేంద్రాల ద్వారా వివిధ నైపుణ్యాలపై శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేసి, ఎలక్ట్రీషియన్, మెకానిక్ వంటి రంగాల్లో విద్యార్థుల ప్రతిభను వెలికితీస్తున్నామని చెప్పారు. ఈ శిక్షణల ద్వారా వారు స్వయం ఉపాధి పొందడమే కాకుండా మరికొందరికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. వైద్య రంగంలో కూడా పేదవారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందన్నారు. కుటుంబంలో ఎవరికైనా అనారోగ్యం కలిగితే ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం చేసి, నాణ్యమైన వైద్య సేవలను అందిస్తున్నామని చెప్పారు. పేదల పక్షపాతిగా ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తోందని వివరించారు. ప్రభుత్వం మీ కోసం అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నందున వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా పాఠశాలలో పదో తరగతి ఇంటర్మీడియట్‌లో శాతం వంద ఫలితాలు సాధించినందుకు ప్రిన్సిపాల్ మరియు సిబ్బందిని రాష్ట్ర ప్రభుత్వ తరఫున హృదయపూర్వకంగా అభినందించారు. ఇదే విధంగా భవిష్యత్తులో కూడా మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. పినపాక శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ , ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను నిర్మిస్తోందన్నారు. పినపాక నియోజకవర్గంలో కూడా ఈ పాఠశాల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రతి పేదవాడి సొంతింటి కలను నెరవేర్చే దిశగా ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయడంతో పాటు గిరిజన అభివృద్ధి కోసం అదనంగా 1000 ఇళ్లు మంజూరు చేసి, నియోజకవర్గంలోని 380 గ్రామాలకు సుమారు 4500 ఇళ్లు ఆమోదించామని వివరించారు. పేదలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు 100 పడకల ఆసుపత్రి నిర్మాణం చేపడుతున్నామని, "అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ" ద్వారా పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపరుస్తున్నామని తెలిపారు. భద్రాచలం శాసన సభ్యులు తెల్లం వెంకటరావు మాట్లాడుతూ , ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారిస్తూ డైట్ ఛార్జీలు పెంచి పోషకాహారం అందిస్తున్నదన్నారు. ప్రస్తుతం విద్యార్థులకు సకల సౌకర్యాలు కల్పించబడుతున్నాయని, ఈ అవకాశాలను వినియోగించుకుని ఉన్నత శిఖరాలకు చేరాలని సూచించారు. జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ, "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక -- 99 రోజుల కార్యాచరణ"లో భాగంగా జిల్లా వ్యాప్తంగా పాఠశాలల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి చేపడుతున్నామని తెలిపారు. తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్, ఫర్నిచర్ వంటి వసతులను పూర్తి స్థాయిలో కల్పించేందుకు చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు. వేసవి సెలవుల్లో సమ్మర్ క్లాసులు నిర్వహించి విద్యార్థులకు విద్యతో పాటు క్రీడలు, సాంస్కృతిక, నైపుణ్యాభివృద్ధి అంశాల్లో శిక్షణ అందించనున్నామని తెలిపారు. పేరెంట్స్ మీటింగ్స్ ద్వారా తల్లిదండ్రుల్లో అవగాహన పెంచుతూ, విద్యార్థుల డ్రాప్‌ఔట్ రేటును తగ్గించే చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ, విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకుని చదువుపై దృష్టి సారించాలని సూచించారు. ఉన్నత స్థాయికి ఎదిగి సమాజానికి సేవ చేయాలని ఆకాంక్షించారు. ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి రాహుల్ మాట్లాడుతూ, ఈ విద్యాసంస్థలో ప్రస్తుతం 584 మంది విద్యార్థులు చదువుకుంటున్నారని తెలిపారు. 16 గదులతో నిర్మించిన కొత్త డార్మెటరీ ద్వారా సుమారు 600 మందికి వసతి కల్పించగల సామర్థ్యం ఏర్పడిందన్నారు. విద్యార్థుల ఉత్తీర్ణత శాతం మెరుగ్గా ఉందని, ఐఐటీ తదితర ఉన్నత విద్యాసంస్థల్లో ప్రవేశాల కోసం ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. గిరిజన గురుకుల విద్యాసంస్థల అభివృద్ధికి ప్రభుత్వం రూ.53 కోట్లు మంజూరు చేయగా, భద్రాచలం ఐటీడీఏకు రూ.6 కోట్లు, ఈ పాఠశాలకు రూ.25 లక్షలు కేటాయించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. గిరిజన పాఠశాలల్లో కూడా డిజిటల్ తరగతులు నిర్వహించేలా తగిన సౌకర్యాలు కల్పించే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని మంత్రి ని కోరారు. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ పూనెం రమేష్,పాఠశాల ప్రిన్సిపాల్ రాణి, ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# చేవెళ్ల డిక్లరేషన్లో కాంగ్రెస్ పార్టీ గిరిజనులకు ఇచ్చిన హామీల అమలు కోసం ఉద్యమిస్తాం

-తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీరామ్ నాయక్ పిలుపు.

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఏప్రిల్ 23



కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే చేవెళ్ల డిక్లరేషన్ లో గిరిజనులకు ఇచ్చిన హామీలను ఆరు నెలల్లోపు అమలు చేస్తామని ఇప్పటివరకు ఒక్క హామీని కూడా అమలు చేయకుండా గిరిజనులకు మోసం చేయడాన్ని వ్యతిరేకిస్తూ త్వరలోనే తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్రవ్యాధిత ఉద్యమాన్ని చేపడుతుందని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీ రామ్ నాయక్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. గురువారం కొత్తగూడెం క్లబ్ లో వాంకుడోత్ అమర్ సింగ్ అధ్యక్షతన జరిగిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ముఖ్య కార్యకర్తలు సమావేశంలో ఆర్ శ్రీరామ్ నాయక్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సమక్షంలో అసెంబ్లీ ఎన్నికల ముందు చేవెళ్లలో నిర్వహించిన ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్ లో గిరిజనులకు 15 రకాల వాగ్దానాలు ఇచ్చిందని గుర్తు చేశారు. వీటన్నిటిని అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోపు అమలు చేస్తామన్న ప్రభుత్వం రెండున్నర ఏళ్ల అవుతున్న ఒక్క హామీని కూడా అమలు చేయకుండా 40 లక్షల మంది గిరిజనులను మోసం చేసిందని విమర్శించారు. గిరిజనులకు 12 శాతం రిజర్వేషన్ పెంచుతామని, అంబేద్కర్ అభయహస్తం పేరుతో ప్రతి ఇంటికి 12 లక్షల రూపాయలు రుణమిస్తామన్నారు. సమ్మక్క సారక్క పథకం కింద ప్రతి గిరిజన తండా గూడెం గ్రామపంచాయతీకి ప్రతి ఏటా 25 లక్షల రూపాయలు ఇస్తామన్నారు. రాష్ట్రంలో మైదాన ప్రాంత గిరిజనులకు ఐదు జిల్లాల్లో ప్రత్యేక ఐటిడిఏ లను ఏర్పాటు చేస్తామని, బంజారా ఏజెన్సీ ఎరుకల మూడు కార్పొరేషన్లను ఏర్పాటు చేసి ప్రతీ కార్పొరేషన్ 500 కోట్ల రూపాయలు కేటాయిస్తామన్న డిమాండ్లలో ఏ ఒక్కటి నెరవేర్చలేదని ఆరోపించారు. ఈ హామీల సాధన కోసం కలిసి వచ్చే ఇతర గిరిజన సంఘాలను కలుపుకొని మే నెలలో రాష్ట్రవ్యాప్త ఉద్యమాన్ని చేపడుతున్నట్లు ప్రకటించారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మధు కున్సావత్ షణ్ముక్ భుక్యా శంకర్ ఇస్లావత్ భద్రు లాకవత్ కుమార్ వాంకుడోత్ సురేష్ నునవత్ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ-ఇరిగేషన్ కాలువ కబ్జాపై విచారణ

**-కాలువ పునరుద్ధరణకు చర్యలు**
**-ఇరిగేషన్ ఏఏఈ గుగులోత్ శ్రీదేవి**

గూడూరుమండల పతినిధి ఏప్రిల్ 23. (తెలంగాణ పత్రిక)

మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రంలో రెవెన్యూ కాలువను కబ్జా చేసి, రియల్ ఎస్టేట్ వ్యాపారం నిర్వహిస్తున్న ఘటనపై జిల్లా అధికారుల ఆదేశాల మేరకు, ఇరిగేషన్ శాఖ అధికారులు విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా ఇరిగేషన్ ఏఏఈ గుగులోత్ శ్రీదేవి మాట్లాడుతూ.. సర్వేయర్‌తో కలిసి స్థలాన్ని సర్వే చేసి పరిశీలించినట్లు తెలిపారు. కాలువకు సంబంధించిన రికార్డులను పరిశీలించి, సర్వే నివేదిక ఆధారంగా తగిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. కాలువను కబ్జా చేసి రియల్ ఎస్టేట్ వ్యాపారం నిర్వహిస్తున్న వారిపై చర్యలు తీసుకునేందుకు, జిల్లా



అధికారులకు నివేదిక అందజేస్తామని వెల్లడించారు. కొత్తకుంట చెరువు నుంచి పారకం కాలువ ద్వారా కోడి చెరువుకు వెళ్లే సహజ నీటి ప్రవాహ మార్గాన్ని పునరుద్ధరించేందుకు చర్యలు చేపడతామని ఆమె తెలిపారు. కాలువల ఆక్రమణలపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని హెచ్చరించారు. ఈ సర్వే కార్యక్రమంలో గూడూరు రెవెన్యూ ఇన్స్పెక్టర్ భరత్ కుమార్, సర్వేయర్ రాజు, ఇరిగేషన్ శాఖ వర్క్ ఇన్స్పెక్టర్ మహమ్మద్, తదితరులు పాల్గొని



పరిశీలించారు. ఈ సందర్భం గా ఫిర్యాదుదారులు వాంకుడోత్ కటార్ సింగ్, భూక్య సురేష్ నాయక్, ఎండి. రహీం పాషా, మాలోత్ రాజారాం, దేవేంద్ర చారి, నూకల అశోక్, మండల కుమార్, సల్మాన్ ఖాన్ తదితరులు హాజరయ్యారు. కాలువ ఆక్రమణలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదుదారులు డిమాండ్ చేశారు.

# కాళేశ్వరం విచారణ కమిషన్ వ్యవహారంలో రేవంత్ సర్కార్‌కు హైకోర్టు చెంప పెట్టు

తెలంగాణ పత్రిక ఏప్రిల్ 23 రెబ్బెన:

కాళేశ్వరం విచారణ కమిషన్ వ్యవహారంలో రేవంత్ సర్కార్‌కు హైకోర్టు చెంప పెట్టు లాంటిదని రెబ్బెన మండల బిఆర్ఎస్ నాయకులు గురువారం రోజు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ?ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి ఆదేశాల మేరకు రెబ్బన మండల నేతలు మాట్లాడుతూ, కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణ పేరుతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం సాగించిన రాజకీయ కక్షసాధింపుకు హైకోర్టు తీర్పుతో తెరపడిందని పేర్కొన్నారు. పీసీ ఘోష్ కమిషన్ నివేదిక అనేది స్వతంత్రమైనది కాదని, అది పూర్తిగా కాంగ్రెస్ పార్టీ రాసిచ్చిన స్క్రిప్ట్ అని స్పష్టమైందని, సహజ న్యాయ సూత్రాలను ఉల్లంఘించి మాజీ సీఎం కేసీఆర్ , మాజీ మంత్రి హరీష్ రావుని రాజకీయంగా ఇబ్బందులకు గురిచేయాలని ప్రభుత్వం పన్నిన కుట్రలను కోర్టు అడ్డుకోవడం గమనార్హమని వారు వ్యాఖ్యానించారు. ప్రాజెక్టును పట్టించుకోకుండా రాజకీయ డ్రామాలతో ప్రజలను పక్కదారి పట్టిస్తున్న ప్రభుత్వం, ఇప్పటికైనా తన అహంకారం వీడి రాష్ట్ర రైతాంగానికి బేషరతుగా క్షమాపణ చెప్పాలని,



లేనిపక్షంలో ప్రజలు రానున్న రోజుల్లో రేవంత్ సర్కార్‌కు తగిన గుణపాఠం చెబుతారని వారు తీవ్రంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పోటు శ్రీధర్ రెడ్డి,సర్పంచులు అజ్మీర బాబురావు,దుర్గం రద్వాజ్,పర్కాల సాగర్ గౌడ్,మాదాసు రవీందర్, అనుముల రాజేష్ గారు ఉప సర్పంచులు టీవీ వరలక్ష్మి దుర్గారావు, తోట లక్ష్మణ్, మాజీ సింగిల్ విండో చైర్మన్ సంజీవ్, సత్తన్న,మాజీ ఉప సర్పంచ్లు బొమ్మని శ్రీధర్ గారు మాజీ ఏఎంసి వైస్ చైర్మన్: కుందరపు శంకరమ్మ, పార్టీ నాయకులు పందిరిలో మదనయ్య, దుర్గారావు, అఫ్రోద్దీన్, అన్నపూర్ మురళి గౌడ్,బట్టి ప్రభాకర్, దామోదర్, చిట్టిబాబు, విలాస్ వస్త్రం నాయక్, ఇతర ప్రముఖులు మరియు పార్టీ నాయకులు కూడా పాల్గొన్నారు.

# 2019 బ్యాచ్ ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్ కు మెదక్ (DYCF) జోజి ఎంపిక

**-అటవీ శాఖలో అలుపెరగని ఆణిముత్యం క్రమశిక్షణ గల పనితీరుకు నిదర్శనం**
**-కలెక్టర్ జిల్లా అధికారులు , అటవీ శాఖ సిబ్బంది శుభాకాంక్షలు వెల్లువ**
**-మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ప్రశంస**

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 23 ఏప్రిల్

మెదక్ జిల్లాలో డిప్యూటీ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ (DYCF)డిప్యూటీ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ పనిచేస్తున్న జోజి 2019 బ్యాచ్కు చెందిన ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్ కు ఎంపిక కాబడిన సందర్భంలో జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా పూల మొక్క అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ (DYCF) జోజి అటవీ శాఖలో అలుపెరగని ఆణిముత్యంగా పనిచేస్తూ జిల్లాలో అటవీ శాఖను క్రమశిక్షణగా నడిపిస్తూ ఉత్తమ పనితీరు కనబరుస్తూ ప్రశంసలు అనుకుంటున్నారని కొనియాడారు. 2019 బ్యాచ్ కుచెందిన ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్ కు ఎంపిక కావడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంలో డిఎఫ్ఓ జోజి మాట్లాడుతూ ఉద్యోగ విధి నిర్వహణలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందులో1993లో ఎఫ్ఆర్ఓ గా జాయిన్ అయి 2008 సంవత్సరంలో అసిస్టెంట్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ (ACF) గా పదోన్నతి పొంది తదుపరి 2017 సంవత్సరంలో డిప్యూటీ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ (DYCF) గా పదోన్నతి పొంది నాగర్ కర్నూల్



జిల్లాలో పనిచేస్తున్నట్టు వివరించారు. అటవీ శాఖలో అంచలంచెలుగా ఉన్నత పదవులు అధిరోహిస్తూ 2019 బ్యాచ్ కు చెందిన ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్ కు ఎంపికైన సందర్భంలో ఉన్నతాధికారులందరికీ ధన్యవాదాలు తెలిపారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా సంక్షేమ శాఖలపై కలెక్టర్ సమీక్షించారు





**-వసతి గృహాలు, గురుకులాల్లో మౌలిక వసతులు మెరుగుపరచాలి**
**- కలెక్టర్ ఆశిష్ సంగవాన్**

కామారెడ్డి, ఏప్రిల్ 23,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఎస్సీ ,ఎస్టీ ,బీసీ,మైనారిటీ సంక్షేమ శాఖలు చేపట్టిన కార్యక్రమాలపై కామారెడ్డిజిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ సంబంధిత అధికారులతో గురువారం జిల్లా కలెక్టరేట్లో సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టర్ శ్రీ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ సంక్షేమ వారోత్సవాల్లో భాగంగా నాలుగు రోజుల కార్యాచరణ రూపొందించామని తెలిపారు. మొదటి రోజు:జిల్లాలోని సంక్షేమ వసతి గృహాలు, సంక్షేమ పాఠశాలలు, కళాశాలలు, కస్తూర్బా పాఠశాలలను మండల స్థాయి, డివిజన్ స్థాయి, జిల్లా స్థాయి అధికారులు విస్తృతంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు అందుతున్న వసతులు, భోజనం, మౌలిక సదుపాయాలను పరిశీలించారు. రెండవ రోజు:వసతి గృహాల విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వం, క్విజ్, ఆటల పోటీలు వంటి వివిధ రకములైన పోటీలు నిర్వహించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. జిల్లా వ్యాప్తంగా ఈ కార్యక్రమంలో 5,009 మందివిద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారని కలెక్టర్ వెల్లడించారు. మూడవ రోజు: వసతి గృహాలను ఇంజనీరింగ్ అధికారులు తనిఖీ చేసి, కావలసిన మైనర్ మరమ్మతులకు సంబంధించి ప్రతిపాదనలు సిద్ధం చేశారు. భవనాల లీకేజీలు, మరుగుదొడ్లు, తాగునీటి సౌకర్యం, విద్యుత్ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించామని తెలిపారు. నాలుగవ రోజు: సంక్షేమ వారంలో జరగబోయే మిగతా కార్యక్రమాలను నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం పూర్తి చేసి, రోజువారీ నివేదికలను వెంట వెంటనే ప్రభుత్వానికి సమర్పించాలని సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. సంక్షేమ హాస్టళ్లలో చదివే ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య, పౌష్టికాహారం, మెరుగైన వసతులు కల్పించడం ప్రభుత్వ ప్రథమ కర్తవ్యమని, ఇందులో ఎలాంటి అలసత్వం సహించబోమని కలెక్టర్ శ్రీ ఆశిష్ సంగవాన్ స్పష్టం చేశారు.ఈ సమీక్షా సమావేశంలో జిల్లా వివిధ శాఖలఅధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# వేసవి సెలవులపై పేరెంట్స్‌కు అవగాహన

**-ప్రభుత్వ బడుల్లోనే పిల్లలను చేర్పించాలి: హెచ్ఎం రేవతి**




ఇల్లంతకుంట, ఏప్రిల్ 22 తెలంగాణ పత్రిక

రేపటి నుంచి ప్రభుత్వ పాఠశాలలకు వేసవి సెలవులు ప్రారంభం కానున్నాయి. జూన్ 11న తిరిగి పునఃప్రారంభం అవుతాయి. ఈ నేపథ్యంలో రేపాక జడ్పీహెచ్ఎస్‌లో మంగళవారం ప్రధానోపాధ్యాయురాలు రేవతి ఆధ్వర్యంలో పేరెంట్స్ సమావేశం నిర్వహించారు. తల్లిదండ్రుల సమక్షంలో విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డులు అందజేశారు. అనంతరం హెచ్ఎం రేవతి మాట్లాడుతూ ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన బోధన అందుతోందని, మన బడిని మనం కాపాడుకోవాలంటే పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని కోరారు.పాఠశాలలో విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉందని, జూన్‌లో జరిగే బడిబాట కార్యక్రమంలో రేపాక, తలలపల్లె గ్రామ సర్పంచులు, యువకులు పాల్గొని సంఖ్య పెంచడానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఎస్ఎంసీ చైర్మన్, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఘనంగా భగీరథ మహర్షి జయంతి వేడుకలు

**-భగీరథ మహర్షి త్యాగం, పట్టుదల ప్రతి ఒక్కరికీ ఆదర్శంగా నిలుస్తాయి**
**-జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**



మెదక్ జిల్లాప్రతినిధి (తెలంగాణ పత్రిక) 23 ఏప్రిల్

గురువారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో భగీరథ మహర్షి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ నగేష్ తో కలిసి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ హాజరై, జ్యోతి ప్రజ్వలన గావించి, మహర్షి చిత్రపటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సగర వంశీయులైన భగీరథ మహర్షి గంగా నదిని స్వర్గం నుంచి భూమిపైకి తీసుకువచ్చిన గొప్ప తపస్వి అని కొనియాడారు. భగీరథ మహర్షి పట్టుదల, సేవాభావం ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని కలెక్టర్ పేర్కొన్నారు. అసాధ్యాన్ని సుసాధ్యం చేసి గంగానదిని భూమికి తెచ్చిన మహనీయుడిగా భగీరథుని చరిత్రలో నిలిచిపోయారని అన్నారు. అందుకే గొప్ప ప్రయత్నాలను 'భగీరథ ప్రయత్నం'గా పిలుస్తారని వివరించారు. అనంతరం అధికారులు, కుల సంఘాల ప్రతినిధులు, కార్యదర్శులు, అధ్యక్షులు, తదితరులు ఆయన చిత్రపటానికి అంజలి ఘటించి, నివాళులు సమర్పించారు.ఈ కార్యక్రమంలో డీఎఫ్ఓ జోజి, డిపిఓ యాదయ్య, డి ఆర్ డి ఓ శ్రీనివాసరావు, కలెక్టరేట్ ఏవో యూనస్, సహాయ వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి గంగా కిషన్, సంఘ నాయకులు జిల్లా అధ్యక్షుడు సాయిలు ఉప్పల సాగర సంఘ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వరి కొను గోళ్లు వేగవంతం చేయాలి

**-కామారెడ్డిజిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్**

కామారెడ్డి, ఏప్రిల్ 23,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ గురువారం లింగంపేట మండలం అయ్యర్పల్లి గ్రామంలోని ఐకేపీ పీపీసీ కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ రైతులతో నేరుగా మాట్లాడి, కొనుగోలు కేంద్రంలో వారికి ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ధాన్యం తూకం, తేమ శాతం పరీక్ష, గన్నీ బ్యాగుల లభ్యత తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం వరి సేకరణకు సంబంధించిన సివిల్ సప్లైస్, మార్కెటింగ్, ఐకేపీ, పీఏసీఎస్ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ "రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని చివరి గింజ వరకు కొనుగోలు చేయాలి. కొనుగోలు ప్రక్రియలో ఎక్కడా జాప్యం జరగకుండా చూడాలి" అని అధికారులను ఆదేశించారు. "కొనుగోలు చేసిన వెంటనే రైతులకు చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలి. దీని కోసం ప్రతి రోజు జరిగే కొనుగోళ్ల వివరాలను అదే రోజు ఓ పి ఎం ఎస్ ట్యాబ్‌లో తప్పనిసరిగా నమోదు చేయాలి. నమోదులో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు" అని హెచ్చరించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కేంద్రాల్లో తాగునీరు, నీడ వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. దళారుల ప్రమేయం లేకుండా పారదర్శకంగా కొనుగోళ్లు జరపాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన దోమకొండ సర్పంచి ఐరేని నర్సయ్య



కామారెడ్డి ,ఏప్రిల్ 23,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద గురువారం సిసి రోడ్డు నిర్మాణ పనులను స్థానిక సర్పంచ్ ఐరేని నర్సయ్య, మాజీ జెడ్పిటిసి తిర్మల్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ చొరవతో దోమకొండ మండలంలో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులు రెండు కోట్ల పది లక్షల రూపాయలు సీసీ రోడ్డు నిర్మాణ పనులకు మంజూరైనట్లు తెలిపారు. దోమకొండ గ్రామంలో రూపాయలు 75 లక్షలు మంజూరు కాగా, 10 లక్షల విలువగల పనులను దోమకొండ ప్రభుత్వ జూనియర్కళాశాల వద్ద గురువారం ప్రారంభించారు. పోలీస్ స్టేషన్ రోడ్ సీసీ నిర్మాణానికి పదిహేను లక్షలు, గురుకుల పాఠశాల రహదారికి సీసీ నిర్మాణానికి 30 లక్షలు, అంతర్గత రహదారుల సిసి నిర్మాణాలకు 20 లక్షలు మంజూరైనట్లు వారు పేర్కొన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో సిసి నిర్మాణాలు జరుగుతుండగా, మరికొన్ని ప్రాంతాలలో తొందర్లోనే సీసీ నిర్మాణాలు ప్రారంభమవుతాయని తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ బొమ్మెర శ్రీనివాస్, ఏఎంసీ డైరెక్టర్ గోపాల్ రెడ్డి, దోమకొండ పట్టణ అధ్యక్షులు సీతారాం మధు, చాముండేశ్వరి ఆలయ కమిటీ చైర్మన్ సిద్ధారెడ్డి, పిఎసిఎస్ మాజీ చైర్మన్ నర్సారెడ్డి, వార్డు సభ్యులు పాలకుర్తి శేఖర్, చింతల స్వామి, నాయకులు అబ్రబోయిన రాజేందర్, నల్లపు శ్రీనివాస్, బత్తిని సీద్ధరాములు, నగరం నరసింహులు, నేతుల మల్లేశం, బట్టి రాములు, ఐరేని రాజేందర్, షమ్మీ, నయీమ్, మహమ్మద్, బొబ్బసాని శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్‌లో ఘనంగా మహర్షి భగీరథ జయంతి వేడుకలు

-భగీరథుని కృషి స్ఫూర్తిదాయకం:
-జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్



కామారెడ్డి , ఏప్రిల్23, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో గురువారం మహర్షి భగీరథ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ శ్రీ ఆశిష్ సంగ్వాన్ ముఖ్య అతిథిగా హాజరై మహర్షి భగీరథ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ "మహర్షి భగీరథుడు తన పట్టుదల, అకుంఠిత దీక్షతో గంగానదిని భువికి తెచ్చి లోక కల్యాణం చేశారు. అసాధ్యాన్ని సుసాధ్యం చేసిన ఆయన కృషి నేటి తరానికి ఎంతో స్ఫూర్తిదాయకం" అని కొనియాడారు. భగీరథుని వలె మనమందరం సమాజ హితం కోసం నిస్వార్థంగా పనిచేయాలి. ముఖ్యంగా ప్రభుత్వ అధికారులు, సిబ్బంది భగీరథుని ఆశయాలను ఆదర్శంగా తీసుకొని ప్రజా సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేయాలి అని పిలుపునిచ్చారు. జల సంరక్షణ, పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ విషయాల్లో భగీరథుని స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. సగర పుత్రులకు ముక్తిని కలిగించడం కోసం తరతరాలుగా చేసిన తపస్సును కొనసాగించి విజయం సాధించిన భగీరథుని సంకల్పం అందరికీ ఆదర్శమని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్, ఏ సి ఎల్ బిమధు మోహన్ . జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి జయరాజ్, సహాయ వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి చక్రధర్ , పవన్, సునీత, అశ్వక్, జీవన్,శాంతయ్య తదితరులు, జిల్లా అధికారులు పలువురు ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొన్నారు.

## పూర్తి కావస్తున్న అక్రమ నిర్మాణ కట్టడం

రాజేంద్రనగర్ ప్రతినిధి ఏప్రిల్ 23 తెలంగాణ పత్రిక.



రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని శంషాబాద్ పట్టణం ఆర్.బి నగర్ లో అక్రమ నిర్మాణ కట్టడం పూర్తి దశకు చేరుకుంది. అధికారుల అండదండలతో అక్రమ నిర్మాణం పూర్తికావస్తున్న అధికారులు మాత్రం ఏమాత్రం చర్యలు తీసుకోకపోవడం పట్ల ప్రజలు తీవ్రంగా విమర్శిస్తున్నారు. అధికారులు వెంటనే స్పందించి అక్రమ నిర్మాణ కట్టడాలను తొలగించాలని కోరుకుంటున్నారు. జీవో 111 లో బహుళ అంతస్తులకు ఎటువంటి అనుమతులు లేనప్పటికీ అవేవీ పట్టించుకోకుండా ఇష్టం వచ్చినట్లు బహుళ అంతస్తులను నిర్మించి నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు. అధికారులు వెంటనే స్పందించి అక్రమ నిర్మాణం కట్టడాల ను కూల్చివేయాలని ప్రజలు కోరుతున్నారు.

# రైతులకు అధిక దిగుబడిని ఇచ్చే నాణ్యమైన విత్తనాలను అందించడమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశము

-తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 23 ఏప్రిల్







రైతులకు నమ్మకమైన, అధిక దిగుబడిని ఇచ్చే నాణ్యమైన విత్తనాలను అందించడమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి అన్నారు.గురువారం మెదక్ జిల్లా ఐడీఓసీ సమావేశ మందిరంలో విత్తన డీలర్లు, సహకార సంఘాల ప్రతినిధులు, ఎఫ్‌పీఓలు (FPOs) మరియు ఏఆర్ఎస్‌కే (ARSK) కేంద్రాల ప్రతినిధులతో నిర్వహించిన విస్తృత స్థాయి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ నేరుగా రైతులతో అనుసంధానమై, వారి ద్వారానే విత్తన ఉత్పత్తి చేపడుతుందని చైర్మన్ తెలిపారు. సేకరించిన విత్తనాలను కఠినమైన ప్రమాణ పరీక్షల అనంతరం ధృవీకరించి మాత్రమే రైతులకు అందజేస్తున్నామని అన్నారు. దీనివల్ల రైతులకు నాణ్యతపై పూర్తి భరోసా ఉంటుందని వివరించారు. వానకాలం సీజన్‌కు విత్తనాలు సిద్ధం ప్రస్తుత వానకాలం (ఖరీఫ్) సీజన్‌కు సంబంధించి జిల్లాలో విత్తనాల కొరత లేదని ఆయన స్పష్టం చేశారు. సన్న రకాలు బీపీటీ 5204, ఆర్ఎన్ఆర్ 15048, కెఎన్ఎం 1638. దొడ్డు రకాలు: కెఎన్ఎం 118, ఎమ్‌టియు 1010. పై రకాల విత్తనాలు నిల్వలో సమృద్ధిగా ఉన్నాయని, ప్రభుత్వం సూచించిన రకాలను మాత్రమే డీలర్లు విక్రయించాలని ఆదేశించారు. పచ్చిరొట్ట ఎరువులైన జీలుగ, జనుము విత్తనాలను కూడా సకాలంలో రైతులకు అందజేస్తామని పేర్కొన్నారు. సహకార సంఘాల పాత్రపై సూచనలు సహకార సంఘాలు, ఏఆర్ఎస్‌కే కేంద్రాలు కేవలం రాయితీ ఉన్న పచ్చిరొట్ట విత్తనాలపైనే కాకుండా, ఇతర పంటల విత్తనాలను కూడా రైతులకు అందించడంలో చొరవ చూపాలని కోరారు. లైసెన్స్ కలిగిన ప్రతి విత్తన డీలర్ విత్తనాభివృద్ధి సంస్థ ఉత్పత్తులను తప్పనిసరిగా విక్రయించాలని సూచించారు. మెదక్ జిల్లా సాగు అంచనాలు మెదక్ జిల్లాలో ఈ సీజన్‌లో సుమారు 3.20 లక్షల ఎకరాల్లో వరి సాగు అవుతుందని అంచనా వేస్తున్నామని, అందుకు 82 వేల క్వింటాళ్ల విత్తనం అవసరమని తెలిపారు. ఇందులో కనీసం 40 వేల క్వింటాళ్ల నాణ్యమైన విత్తనాలను ప్రభుత్వం ద్వారా సరఫరా చేసేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. రాబోయే నూతన విత్తన చట్టం ద్వారా రైతుల హక్కులతో పాటు, డీలర్ల ప్రయోజనాలను కూడా ప్రభుత్వం కాపాడుతుందని అన్నారు. అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్న నేపథ్యంలో ప్రభుత్వ విత్తనాలను రైతులు కొనుగోలు చేసేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని విత్తన సరఫరా వ్యవస్థను బలోపేతం చేయడమే ధ్యేయంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి నిత్యానంద్ , జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు పి ప్రభాకర్ రెడ్డి ఏడీఏలు, ఎంఏఓలు, జిల్లా సహకార అధికారి (DCO), విత్తనాభివృద్ధి సంస్థ అధికారులు, విత్తన డీలర్లు మరియు ఎఫ్‌పీఓ ప్రతినిధులు పాల్గొన్నారు.

# గంగిరెద్దుల కాలనీ అభివృద్ధికి ఎస్సీపీసీఆర్ సభ్యురాలు మర్రిపల్లి చందన దత్తత





-బాలల సంక్షేమానికి పలు కార్యక్రమాలు

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 23, తెలంగాణ పత్రిక

స్టేట్ చైల్డ్ ప్రొటెక్షన్ కమిషన్ (ఎస్‌సీపీసీఆర్) మెంబర్ మర్రిపల్లి చందన మరియు సంకల్ప ఫౌండేషన్ డైరెక్టర్ అండ్ ఫండర్ రోజీ సనుగుల గ్రామంలోని గంగిరెద్దుల కాలనీని విజిట్ చేశారు. కాలనీని మర్రిపల్లి చందన అడాపట్ చేసుకున్న నేపథ్యంలో, కాలనీ డెవలప్మెంట్ మరియు చిల్డ్రన్ వెల్ఫేర్ కోసం పలు ప్రోగ్రామ్స్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా కాలనీలోని పిల్లలకు 50 డేస్ పాటు టీచింగ్ అందించేందుకు ఒక టీచర్‌ను అపాయింట్ చేశారు. అలాగే పిల్లల పర్సనల్ హైజీన్ కోసం ఒక బార్బర్‌ను కూడా ఏర్పాటు చేశారు. యూత్ మరియు విమెన్ ఎంప్లాయ్మెంట్ కోసం ఒక సీవింగ్ మెషిన్ అందజేసి, దానిపై ట్రైనింగ్ ఇవ్వడానికి ఒక ట్రైనర్‌ను నియమించారు. అదేవిధంగా సంకల్ప ఫౌండేషన్ తరపున కాలనీలోని సుమారు 100 మంది పిల్లలకు క్లాత్స్, ఫుట్‌వేర్, టూత్‌పేస్ట్, సోప్స్, వాటర్ బాటిల్స్, నేల్ కట్టర్స్, బుక్స్, పెన్స్, షార్పనర్స్, ఇరేసర్స్, సానిటరీ న్యాప్కిన్స్, హ్యాండ్‌వాష్, టవల్స్ మరియు ఇతర అవసరమైన ఐటమ్స్ డిస్ట్రిబ్యూట్ చేశారు. అదనంగా 11 మంది పిల్లలకు హెయిర్ కటింగ్ చేయించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, డిస్ట్రిక్ట్ విమెన్ వెల్ఫేర్ ఆఫీసర్ (డబ్ల్యూడబ్ల్యూఓ) లక్ష్మీరాజ్యం, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ మెంబర్ అంజయ్య , డీసీపీవో కవిత , ఏసీ డీపీవో సుచరిత, సూపర్వైజర్స్, అంగన్‌వాడీ టీచర్స్, వీఆర్‌ఓలు, స్కూల్ హెడ్‌మాస్టర్స్, గంగిరెద్దుల కాలనీ నివాసులు, పిల్లలు మరియు పెద్దలు పాల్గొన్నారు.

# విద్యార్థుల ప్రగతి పత్రాలను పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్







-తల్లిదండ్రుల భాగస్వామ్యంతోనే విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధి
-కామారెడ్డి కలెక్టర్

కామారెడ్డి ,ఏప్రిల్ 23, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల , కళాశాల (బాలుర), లింగంపేట నందు 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక' కార్యక్రమంలో భాగంగా నాలుగవ రోజు గురువారం విద్యార్థుల తల్లిదండ్రులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ విద్యార్థుల ప్రగతి పత్రాలను తల్లిదండ్రులకు స్వయంగా అందజేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ "మహాత్మా జ్యోతిబాపూలే ఆశయ సాధనకు గురుకులాలు ఎంతో కృషి చేస్తున్నాయి. పిల్లలకు నాణ్యమైన విద్యతో పాటు క్రమశిక్షణ, నైతిక విలువలు నేర్పిస్తున్న ఉపాధ్యాయులకు అభినందనలు" అని అన్నారు."విద్యార్థుల ప్రగతిలో తల్లిదండ్రుల పాత్ర చాలా కీలకం. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేస్తేనే విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధి సాధ్యమవుతుంది. పిల్లలపై నిరంతరం దృష్టి సారించి, వారి సందేహాలను నివృత్తి చేయాలి" అని సూచించారు."ప్రభుత్వం గురుకులాల ద్వారా అందిస్తున్న సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలి. మీరంతా కలెక్టర్లు, డాక్టర్లు, ఇంజనీర్లు కావాలని నా ఆకాంక్ష" అని విద్యార్థులను ఉద్దేశించి కలెక్టర్ అన్నారు. ప్రగతి పత్రాల ద్వారా విద్యార్థుల బలాలు, బలహీనతలు తెలుసుకొని, మెరుగైన ఫలితాల కోసం కృషి చేయాలని తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ, ఎంపీడీఓ, ఆర్సీఓ, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కాళేశ్వరం అంశంపై హైకోర్టు తీర్పు రేవంత్ సర్కారుకు చెంపపెట్టు: జీవన్ రెడ్డి

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 23, తెలంగాణ పత్రిక





కాళేశ్వరం ప్రాజెక్టు అవకతవకలపై పీసీ ఘోష్ కమిషన్ రిపోర్ట్‌కు వ్యతిరేకంగా హైకోర్టు ఇచ్చిన జడ్జ్మెంట్ రేవంత్ సర్కార్‌కు చెంపపెట్టు వంటిదని బీఆర్ఎస్ స్టేట్ జనరల్ సెక్రటరీ జీవన్ రెడ్డి విమర్శించారు. గురువారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో ఆయన మాట్లాడారు. మహారాష్ట్ర గవర్నమెంట్‌తో విస్తృత డిస్కషన్స్ జరిపిన తర్వాతే కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణం జరిగిందని, గోదావరి జలాల వినియోగం కోసమే మేడిగడ్డ బ్యారేజ్‌ను గత గవర్నమెంట్ నిర్మించిందని ఆయన స్పష్టం చేశారు. కాళేశ్వరం అంటే కేవలం మేడిగడ్డ మాత్రమే కాదని, ఇందులో వందకు పైగా కాంపోనెంట్స్ ఉన్నాయని తెలిపారు. వరల్డ్ క్లాస్ కంపెనీ ఎల్ అండ్ టీ మేడిగడ్డను నిర్మించిన విషయాన్ని గుర్తుచేశారు.అధికారంలోకి వచ్చి మూడేళ్లు కావస్తున్నా తుమ్మిడిహెట్టి బ్యారేజ్ ఎత్తును పెంచకపోవడం రేవంత్ గవర్నమెంట్ అసమర్థతకు నిదర్శనమన్నారు. కేసీఆర్‌ను దోషిగా నిలబెట్టాలనే కుట్రలో భాగంగానే ప్రభుత్వం వ్యవహరిస్తోందని ఆరోపించారు. అదేవిధంగా 'హైడ్రా' పేరుతో గవర్నమెంట్ ధనవంతుల ఎన్‌క్రోచ్‌మెంట్స్‌ను వదిలేసి, పేదవారి ఇళ్లను డెమోలిష్ చేస్తోందని జీవన్ రెడ్డి మండిపడ్డారు. ఇప్పటికైనా గవర్నమెంట్ కళ్లు తెరిచి కుట్ర రాజకీయాలు మానుకుని, మేడిగడ్డ బ్యారేజ్‌ను ప్రజలకు ఉపయోగంలోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. సిరిసిల్లను అగ్రగామిగా నిలిపేందుకు కేటీఆర్ ఎంతో కృషి చేశారని, తెలంగాణ భవిష్యత్తు కేసీఆర్ నాయకత్వంలోనే సురక్షితంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

# ఒంటిపై పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకున్న ఆర్టీసీ డ్రైవర్



-నర్సంపేట ఆర్టీసీ డిపో వద్ద ఉద్రిక్తత......
-తమ డిమాండ్ల సాధన కోసం పోరాడుతున్న కార్మికులు.....
-ప్రభుత్వంతో జరిగిన చర్చలు విఫలం కావడం తమ డిమాండ్లు పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్న ఆవేదనతో......
-ప్రాణ త్యాగానికి సిద్ధపడ్డ ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్....
-ఆర్టీసీ కార్మికులు చేపట్టిన నిరసన ఒక్కసారిగా హింసాత్మకంగా మారింది.....
-రెండు రోజులుగా జరుగుతున్న సమ్మె దిగిరాని రాష్ట్ర ప్రభుత్వం....!

నర్సంపేట ఏప్రిల్ 23 తెలంగాణ పత్రిక

కాంగ్రెస్ పార్టీ ఎలక్షన్లో ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రధానమైన డిమాండ్ ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం అతి ముఖ్యమైన డిమాండ్ ఆర్టీసీని ప్రభుత్వ శాఖలో విలీనం చేసి కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఉద్యోగ భద్రత కల్పించాలని వేతన సవరణ పిఆర్సి అమలు పెండింగ్లో ఉన్న వేతన




సవరణలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.వరంగల్ జిల్లా నర్సంపేట ఆర్టీసీ డిపో వద్ద గురువారం రోజు తీవ్ర విషాదం చోటుచేసుకుంది. తమ సమస్యల పరిష్కారం కోసం కార్మికులు చేపట్టిన నిరసన ప్రదర్శన ఒక్కసారిగా హింసాత్మకంగా మారింది. ప్రభుత్వ మొండి వైఖరిని నిరసిస్తూ ఒక డ్రైవర్ అందరూ చూస్తుండగానే ఒంటికి నిప్పంటించుకోవడం కలకలం రేపింది. గురువారం తమ డిమాండ్ల సాధన కోసం నర్సంపేట డిపో కార్మికులు సమ్మె చేపట్టారు. ఇందులో భాగంగా గురువారం డిపో గేటు ముందు భారీ ధర్నా చేపట్టారు. నిరసన హోరెత్తుతున్న సమయంలో, తీవ్ర మనస్తాపానికి గురైన ఒక డ్రైవర్ తన వెంట తెచ్చుకున్న పెట్రోల్‌ను ఒంటిపై పోసుకుని నిప్పంటించుకున్నాడు. క్షణాల్లో మంటలు చెలరేగడంతో తోటి కార్మికులు హతాశులయ్యారు. వెంటనే అప్రమత్తమైన సిబ్బంది మంటలను ఆర్పివేసి, బాధితుడిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి



తరలించారు. ఈ ఘటనతో ఆగ్రహించిన కార్మికులు యాజమాన్యానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. పరిస్థితి అదుపు తప్పడంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి నిరసనకారులను నిలువరిస్తున్నారు. ఘటనా స్థలంలో భారీగా పోలీసులు మోహరించారు. ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన డ్రైవర్ పరిస్థితి ప్రస్తుతం ఆందోళనకరంగా ఉన్నట్లు తెలుస్తోంది. అధికారుల వేధింపులు యాజమాన్యం నిర్లక్ష్యం వల్లే ఈ అఘాయిత్యం జరిగిందని కార్మిక సంఘాల నేతలు ఆరోపిస్తున్నారు.

# పదవి విరమణ ఉద్యోగులకు సహజమే

-వారి సేవలు మాత్రం చిరస్మరణీయం
-ప్రధానోపాధ్యాయుడు సాంబయ్య

వెల్దుర్తిమండల ప్రతినిధి, ఏప్రిల్ 23 (తెలంగాణ పత్రిక):

పదవి విరమణ ప్రతి ఉద్యోగి సహజమేనని వారు చేసిన సేవలు చిరస్మరణీయమని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సాంబయ్య అన్నారు మండల కేంద్రమైన వెల్దుర్తి గ్రామానికి చెందిన హనుమాద్రి మణెమ్మ గత 34 సంవత్సరాల నుండి వెల్దుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పార్ట్ టైం స్వీపర్గా అపూర్వమైన సేవలందించారని స్వీపర్గా కాకుండా విద్యార్థులకు ఉపాధ్యాయులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని తనై ప్రతి పనిలో నిబ్బగా పనిచేస్తూ అందరి మన్ననలు పొందిందని సాంబయ్య కొని ఆడారు ఆమె గురువారం నాడు పదవి విరమణ పొందడం ఎంతగానో బాధించిన ఉద్యోగులకు పదవి విరమణ తప్పదని ఆయన



అన్నారు మణమ్మ గారు కేవలం ఒక ఉద్యోగిగా కాకుండా పాఠశాల కుటుంబంలో సభ్యురాలిగా అందరితో మమేకమయ్యారు విద్యార్థులతో ప్రేమగా మాట్లాడుతూ వారికి సహాయం చేయడం ఉపాధ్యాయులతో గౌరవంగా వ్యవహరించడం ఆమె ప్రత్యేక లక్షణాలు ఆమె వినయపూర్వక స్వభావం అందరికీ ఆదర్శంగా నిలిచింది 34 సంవత్సరాల తర్వాత సుదీర్ఘ సేవలందించి పదవి విరమణ చేసిన ఆమె చేసిన సేవలు ఇప్పటికీ మరువలేమని ఆమె జీవితం ఒక గొప్ప సందేశాన్ని ఇస్తుందన్నారు ఈ



కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వెంకటస్వామి శ్రీనివాసరావు నరసింహారెడ్డి ఖదీర్ భాష విజయ్ మోహన్ రాజ్ జయసుధ అర్చన అమూల్య శైలజ నవనీత పద్మజ ప్రశాంతి దేవి రేణుక రాధిక ప్రియదర్శిని వెంకట్ రెడ్డి రాము దయానంద్ వెల్దుర్తి సర్పంచ్ ఆదర్శ్ పాల్గొన్నారు.

# మహిళను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వం లక్ష్యం

-కుటుంబాల అభివృద్ధి కోసం చిన్నపాటి పరిశ్రమలు నిర్మించుకోవాలి
-నాటుసారా రహిత గ్రామంగా తీర్చిదిద్దాలి..ఎమ్మెల్యే అధికారులకు ఆదేశాలు.
-వివో బిల్లింగ్,అంగన్వాడి కేంద్రం నూతన భూమి పూజ,పనులు ప్రారంభం
-నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

నర్సంపేట /దుగ్గొండి/ ఏప్రిల్ 23 తెలంగాణ పత్రిక

గత 2004 సంవత్సరంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో రాగానే ఇచ్చిన మాట ప్రకారం లక్షాధికారులను చేసింది.ఇప్పుడు మహిళలకు కోటీశ్వరాలులను చేస్తామని హామీ ఇచ్చి నేడు ఒక్కో మహిళకు 20 లక్షల చొప్పున ఒక గ్రూపులో ఉన్న 12 మంది మహిళా సభ్యులకు అందించి నేడు కోటీశ్వరులను చేసిందని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. దుగ్గొండి మండలంలోని చాపలబండ గ్రామంలో గ్రామ మహిళా సమాఖ్య భవనం, అంగన్వాడి కేంద్రం భవనాల భూమి పూజ పనుల కార్యక్రమాన్ని స్థానిక సర్పంచ్ అల్లాటి ప్రభు అధ్యక్షతన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే



మాట్లాడుతూ వ్యవసాయం కంటే ఎక్కువ ఆదాయం వచ్చే విధంగా మహిళా రుణాలతో అభివృద్ధి కావాలని ఆకాంక్షించారు. మన ప్రాంతాల్లో వ్యవసాయం వర్షంపై ఆధారపడి ఉన్నది.ప్రభుత్వం కొనుగోళ్ళు చేస్తున్నది.ఐనప్పటికీ ఆ కుటుంబాలు మరింత అభివృద్ధి చెందాలని మహిళ సంఘాల ద్వారా రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేయుతనిస్తున్నదని పేర్కొన్నారు. సేంద్రియ వ్యవసాయ వలన లాభదాయకంతో పాటు ఆరోగ్యంగా ఉంటారు.కావున సమతుల్యమైన పంటలకు ఏర్పాటు చేసుకోవాలని ఈ సందర్భంగా రైతులకు సూచించారు. రుణాలు పొందుతున్న మహిళలు నిత్యం ప్రజలకు అవసరమయ్యే పాలు,పెరుగు, ప్లేట్స్, గ్లాసులు తయారు చేసే ఇండస్ట్రీలను ఏర్పాటు చేసుకోవాలని ఎమ్మెల్యే గొంతు



మాధవరెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో సమ్మక్క, ఎంపిడిఓ డాక్టర్ లెక్కల అరుంధతి, డిఆర్డిఏ డిపిఎం రమేష్,ఎంపీఓ శ్రీధర్ గౌడ్,పీఆర్ డిఈ శ్రీకాంత్ రెడ్డి, ఏఈ రజినీకాంత్,ఏపీఓ శ్రీనివాస్, ఏపీఎం రమేష్ కుమార్,గ్రామ విఓ అధ్యక్షురాలు సంధ్య,మండల మహిళ సమాఖ్య అధ్యక్షురాలు సరిత, మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ హింగే రామారావు, దంజ్య నాయక్, నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు చుక్క రమేష్ గౌడ్,మండల ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచ్ లు బందారి రమేష్, ఇంద్రదేవ్, మహిళా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు పార్వతమ్మ, చిలువేరు రజినీభారతి, పలువురు అధికారులు,ప్రజా ప్రతినిధులు తదితలు పాల్గొన్నారు.

# ఆర్టీసీ కార్మికుల సమ్మెకు మద్దతు ఇచ్చిన భాజాపా సిపిఎం నాయకుల ముందస్తు అరెస్ట్

-ప్రభుత్వం నిర్బంధ కాండను ప్రయోగిస్తుంది

వెల్దుర్తిమండల ప్రతినిధి, ఏప్రిల్ 23 (తెలంగాణ పత్రిక):

ఆర్టీసీ కార్మికుల సమ్మెకు మద్దతు తెలిపేందుకు వెళ్లిన బిజెపి సిపిఎం సిఐటియు నాయకులను మెదక్ లో ముందస్తు అరెస్టు చేసి వెల్దుర్తి టానాకు తరలించడం జరిగింది కార్మికులు తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని రాష్ట్ర ప్రభుత్వానికి గత 45 రోజుల ముందే సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది. ముఖ్యంగా ఆర్టీసీ సంస్థకు చెల్లించవలసిన బకాయిలన విద్యుత్ ఎలక్ట్రిక్ బస్సులను ప్రభుత్వమే కొనుగోలు చేసి సంస్థకు అందించాలని అలాగే ఆర్టీసీ సంస్థను పూర్తిగా ప్రభుత్వంలో విలీనం చేయాలని పలు డిమాండ్లతో కూడిన వినతులను ప్రభుత్వానికి ముందస్తుగానే ఇవ్వడం జరిగిందని వాటిని భే కార్యదర్శి అక్రమ అరెస్టులు చేయడం బాధాకరమని సిఐటియు జిల్లా కార్యదర్శి మల్లేశం అన్నారు గతంలో కిరణ్ కుమార్ రెడ్డి ప్రగతి భవన్ గోడలను బద్దలు కొట్టిన



ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరేస్తానని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు వెంటనే ప్రభుత్వం స్పందించి ఆర్టీసీ కార్మికుల సమస్యలను తీర్చాలని బిజెపి జిల్లా మాజీ అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ అన్నారు

## రైతుల సౌకర్యార్థం కొనుగోలు కేంద్రాల్లో ఏర్పాట్లు చేయాలి

-అదనపు కలెక్టర్ గడ్డం నగేష్



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 23, తెలంగాణ పత్రిక

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు చేయాలని, కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ఆదేశించారు. గురువారం వేములవాడ రూరల్ మండలం మర్రిపల్లి, మల్లారం, వేములవాడ పట్టణంలోని బాలా నగర్ లో ప్రాథమిక వ్యవసాయ సహకారం సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.ఇప్పటివరకు ఎంత ధాన్యం సేకరించారు? ఆన్ లైన్ లో వెంటనే నమోదు చేశారా లేదా? అనే వివరాలను నిర్వాహకులను అడిగి తెలుసున్నారు. రైతుల సౌకర్యార్థం చేసిన ఏర్పాట్లను పరిశీలించి పలు సూచనలు చేశారు. తేమ శాతాన్ని పరిశీలించి, నిబంధనలకు అనుగుణంగా ధాన్యం కొనుగోళ్ళు చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వర్షాలు పడితే ఇబ్బందులు కలగకుండా టార్పాలిన్లు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు.

**ధాన్యం ఎప్పటికప్పుడు దింపుకోవాలి**

ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి తీసుకువచ్చిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు దింపుకోవాలి అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ రైస్ మిల్ నిర్వాహకులకు సూచించారు. మర్రిపల్లిలోని మణికంఠ ఇండస్ట్రీస్, మారుతి ఇండస్ట్రీస్ లు, వేములవాడ పట్టణంలోని శ్రీ రామలింగేశ్వర రైస్ మిల్లులను అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు. మిల్లులకు ధాన్యం లోడ్ తో వచ్చిన వాహనాలను ఆలస్యం చేయకుండా దింపుకొని వాహనాలు తిరిగి కొనుగోలు కేంద్రాలను వెళ్లేలా సహకరించాలన్నారు.

## పంట దెబ్బతిన్న రైతులను ఆదుకోవాలి

-ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ



కామారెడ్డి, ఏప్రిల్ 23, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాలోకురిసిన వడగండ్ల వానతో పంటలు దెబ్బతిన్న రైతులను ఆదుకోవాలని ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును గురువారం కోరారు. కురిసిన వడగండ్ల వానతో పంటలు దెబ్బతిన్న రైతులను ఆదుకోవాలని ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కోరారు. వడగండ్ల వాన కారణంగా పంటలు దెబ్బతిన్న భిక్కనూరు మండల రైతులు గురువారం మెదక్ జిల్లా రామాయంపేట మండలం జప్తి శివునూరు వద్ద ఉన్న ఫామ్‌హౌస్‌లో ఆయనను కలిసి తమ గోడును వెల్లబోసుకున్నారు. వెంటనే స్పందించిన ఆయన, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో ఫోన్‌లో మాట్లాడి బాధిత రైతులకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు. ఇవాళ జరిగే క్యాబినెట్ సమావేశంలో ఈ విషయాన్ని ప్రస్తావించి, బాధిత రైతులను ప్రభుత్వం ఆదుకునే విధంగా చర్యలు తీసుకుంటానని మంత్రి తుమ్మల సానుకూలంగా స్పందించినట్లు షబ్బీర్ అలీ తెలిపారు. బాధిత రైతుల వెంట టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బల్యాల సుదర్శన్, ఆలయ పునర్నిర్మాణ కమిటీ చైర్మన్ తాటిపాముల లింబాద్రి, భిక్కనూరు ఉపసర్పంచ్ దుంపల మోహన్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అందె దయాకర్ రెడ్డి, నర్మల రామచంద్రం, మద్దూరి రవి, సంగిశెట్టి పెద్ద గంగయ్య, ముదాం కృష్ణ, చిన్న గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎండకు గడప దాటాలంటేనే జంకుతున్న జనం!



కొత్తగూడ మండల ప్రతినిధి:- ఏప్రిల్ 23. (తెలంగాణ పత్రిక)

మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండలంలో ఎండలు నిప్పులు చెరుగుతున్నాయి. వేసవి ఆరంభంలోనే భానుడు తన ప్రతాపాన్ని చూపిస్తుండటంతో ప్రజలు అల్లాడిపోతున్నారు. ఉదయం 9 గంటల నుంచే ఎండ తీవ్రత మొదలవుతుండటంతో.. మధ్యాహ్నం అయ్యేసరికి రోడ్లన్నీ జనసంచారం లేక వెలవెలబోతున్నాయి.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY తెలుగు దిన పత్రిక
నిజం మా నిజం


## కొనుగోలు కేంద్రాలకు ఆరబెట్టిన వరి ధాన్యాన్ని తీసుకురావాలి

**– జిల్లా కలెక్టర్ కె. హైమావతి**



**సిద్దిపేట జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 23 (తెలంగాణ పత్రిక):**

జిల్లాలో వరి ధాన్యాన్ని వ్యవసాయ క్షేత్రాల వద్ద తేమ శాతం వచ్చే వరకు ఆరబెట్టిన తర్వాతనే ప్రభుత్వ వరి ధాన్య కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి జిల్లా రైతులకు విజ్ఞప్తి చేశారు. గురువారం నంగునూరు మండలం పాలమాకుల, చిన్నకోడూర్ మండలం గోనెపల్లి, పెద్ద కోడూరు గ్రామంలో గల వరి ధాన్య కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు వరి కోత చేయగానే కొనుగోలు కేంద్రానికి కాకుండా వ్యవసాయ క్షేత్రాల వద్దనే తేమ శాతం వచ్చే వరకు అరబెట్టుకుని కేంద్రాలకు తీసుకురావాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. అలాగే సెంటర్ సిబ్బందిపై సమాచారాన్ని గ్రామాల్లోని ప్రతి ఒక్క రైతుకు చేరేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కేంద్రాల్లో గన్ని బ్యాగ్ లు, తేమ శాతం కొలిచే యంత్రాలు, కంతాల, పాడి క్లీనర్లు, వేసవి కాలం దృష్టా కుండలో తాగునీటి వసతి, అకాల వర్షాలు వల్ల ధాన్యం తడవకుండా టార్పలిన్ షీట్లు అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. తేమశాతం చెక్ చేసి తేమశాతం రాగానే వెంటనే లోడ్ చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కేంద్రానికి కేటాయించిన మిల్లులలో ధాన్యం దిగుమతి లో జాప్యం కాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే అకాల వర్షాలు పడే ఆస్కారం ఉందని రాత్రి వేళల్లో ధాన్యంపైన టర్పాలిన్ కవర్లు తప్పనిసరిగా కప్పి ఉంచాలని రైతులకు సూచించారు.

## అర్హులైన జర్నలిస్టులకి అక్రిడిటేషన్ కార్డులు

**–జిల్లా కలెక్టర్ సత్య శారద**

**వరంగల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 23 తెలంగాణ పత్రిక**



జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో గురువారం నూతన మీడియా అక్రిడేషన్ కమిటీ సభ్యులతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశం లో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొని 252 జీవోను అనుసరించి అర్హులైన జర్నలిస్ట్ కి అక్రిడిటేషన్ లు అందజేస్తామని జిల్లా కలెక్టర్ అక్రిడిటేషన్ కమిటీ చైర్ పర్సన్ డాక్టర్ సత్యశారద తెలిపారు. వరంగల్ జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ సమావేశం గురువారం కలెక్టరేట్ ఛాంబర్లో జరిగింది. ఈ సమావేశానికి అధ్యక్షత వ వహించిన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అక్రిడిటేషన్ కోసం ఆన్లైన్ ద్వారా ఐపిఆర్ పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకున్న దరఖాస్తులను జీవో ననుసరించి క్షుణ్ణంగా పరిశీలించి ప్రభుత్వ నిబంధనల ప్రకారం పారదర్శకంగా పంపిణీ చేసేందుకు అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు ప్రయత్నించాలని ఆమె సూచించారు. అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రిడిటేషన్ కార్డు అందే విధంగా కృషి చేస్తామని కలెక్టర్ అన్నారు. ప్రజాస్వామ్యంలో మీడియా కీలకపాత్ర పోషిస్తుందని, నిజమైన సమాచారాన్ని ప్రజలకు అందిస్తున్న పాత్రికేయులకు ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా 2026-2028 సంవత్సరానికి నూతన కార్డులు జారీచేసే పక్రియ ను వేగవంతం చేయాలని వారు పేర్కొన్నారు. అక్రిడిటేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ అని ఆమె పేర్కొన్నారు .ఎవరు కూడా ఆందోళనకు గురి కాకుండా జర్నలిస్టులు ఆన్లైన్లో అప్లై చేసుకోవాలని జర్నలిస్టులకు కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో డిపిఆర్ఓ ప్రేమలత, వరంగల్ జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు శ్రీరాశీ రాశీచందర్, మెండు రవీందర్, దొంతు నవీన్, బోడిగ శ్రీనివాస్, మట్టా దుర్గాప్రసాద్, కోదాటి గోపాలకృష్ణ, పల్లెల సోమేశ్వర్, హుస్సేన్ పాషా, బొల్లపల్లి రాజు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం, శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతిని అధికారికంగా

**–ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు**

**–తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు పొద్దుటూరు. గౌరీ శంకర్**

**పాలకుర్తి/తొర్రూరు(తెలంగాణ పత్రిక)**



: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నది. ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి జయంతినిరాష్ట్ర పండుగగా"ప్రకటించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేసిన తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు పొద్దుటూరు గౌరీ శంకర్.ప్రతి సంవత్సరం "వైశాఖ శుక్ల పక్ష దశమి" నాడు రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వమే ఈ వేడుకలను నిర్వహిస్తుంది. ఈ ఏడాది ఏప్రిల్ 26న రాష్ట్ర పండుగగా జయంతి ఉత్సవాలుఘనంగా జరగనున్నాయి. అన్ని జిల్లాల కలెక్టర్లు ఈ వేడుకలను అధికారికంగా నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. శ్రీ వాసవీ మాత జయంతిని అధికారికంగా ప్రకటించినందుకు తెలంగాణ ప్రభుత్వానికి మరియు గౌరవనీయులైన ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారికి మరియు తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు శ్రీ అమరవాది లక్ష్మీనారాయణ గారికి ఆర్యవైశ్యుల పక్షాన హృదయపూర్వక ధన్యవాదాలు.

## కామారెడ్డిలో అధునాతన రోబోటిక్ ఎండో యూరలాజి సేవలు ప్రారంభం

**-యశోద ఆసుపత్రి యూరాలజిస్ట్ గోపీచంద్**

**కామారెడ్డి, ఏప్రిల్ 23,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**



కామారెడ్డి లో అధునాతన రోబోటిక్, ఎండోయూరాలజీ సేవలు ప్రారంభించడం జరిగిందని సోమాజిగూడ యశోద ఆస్పత్రి యూరాలజిస్ట్ గోపిచంద్ తెలిపారు. గురువారం ఆయన కామారెడ్డి యశోద బ్రాంచ్ కార్యాలయంలో స్థానిక విలేకరులతో మాట్లాడారు. ప్రత్యేక ఆరోగ్య సేవలను మెరుగుపరిచే దిశగా యశోద హాస్పిటల్స్ సోమాజిగూడ కీలక అడుగు వేసిందన్నారు. కామారెడ్డి, పరిసర జిల్లాల ప్రజల కోసం అత్యాధునిక ప్రెసిషన్ రోబోటిక్, ఎండోయూరాలజీ సేవలను అందుబాటులోకి తెచ్చినట్లు పేర్కొన్నారు. తెలంగాణలో పెరుగుతున్న కిడ్నీ, మూత్రపిండ, ప్రొస్టేట్ వ్యాధులకు మెరుగైన చికిత్స అందించడమే లక్ష్యంగా ఈ సేవలను ప్రారంభించినట్టు తెలిపారు. రోబోటిక్ సిస్టమ్‌తో చికిత్స అందిస్తామని ఆయన వెల్లడించారు. ప్రొస్టేట్ క్యాన్సర్, కిడ్నీ క్యాన్సర్, మూత్రాశయ క్యాన్సర్‌లకు ఈ పద్ధతి ఉపయోగపడుతుందని చెప్పారు. ఈ చికిత్స తక్కువ రక్తస్రావం, చిన్న కోతలు, త్వరగా కోలుకోవడం, ఆస్పత్రిలో ఉండే సమయం తగ్గడం ద్వారా రోబోటిక్ చేతులు మనిషి చేతిని అనుకరిస్తూ, మరింత కదలికతో కచ్చితమైన సర్జరీ చేస్తాయన్నారు. కోతలు లేకుండా శరీరంలోని సహజ రంధ్రాల ద్వారా చికిత్స చేసే మచ్చలేని విధానం అందుబాటులోకి తెచ్చినట్టు వివరించారు. కిడ్నీలో రాళ్లకు ఫ్లెక్సిబుల్ స్కోప్, లేజర్‌తో చికిత్స వల్ల పెద్ద కోత అవసరం లేదన్నారు. ఆధునిక యూరాలజీ అంటే పెద్ద కోతలు, ఎక్కువ కాలం కోలుకోవాల్సిన అవసరం లేదన్నారు. రోబోటిక్, ఎండోయూరాలజీ నైపుణ్యా నీ ప్రజలు వినియోగించుకోవాలని వారు సూచించారు.

## యువిక యంగ్ సైంటిస్ట్ కార్యక్రమానికి ఎంపికైన చిన్న మల్లారెడ్డి విద్యార్థిని అభినందించిన కలెక్టర్

**కామారెడ్డి , ఏప్రిల్ 23, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**



భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) నిర్వహిస్తున్న యువికా కార్యక్రమం కు చిన్న మల్లారెడ్డి బాలుర ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థిని రాహుల నిహారికను గైడ్ టీచర్ ప్రవీణ్ కుమార్ లని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశీస్ సాంగ్వాన్ తన కార్యాలయంలో ప్రత్యేకంగా అభినందించారు. పాఠశాల స్థాయి విద్యార్థుల్లో అంతరిక్ష శాస్త్రంపై ఆసక్తిని పెంపొందించడం, శాస్త్రీయ దృక్పథాన్ని అభివృద్ధి చేయడం ప్రధాన లక్ష్యం.ఈ కార్యక్రమంలో భాగంగా దేశవ్యాప్తంగా సైన్సులో వినూత్న కార్యక్రమాల్లో పాల్గొన్న విద్యార్థులను ఎంపికలో భాగంగా చిన్న మల్లారెడ్డిలో తొమ్మిదో తరగతి చదువుతున్న రావుల నిహారిక ఎంపికైంది. ఇందులో దేశవ్యాప్తంగా ఎంపికైన విద్యార్థులకు ఇస్రో శిక్షణ కేంద్రాల్లో ప్రత్యేక శిక్షణ ఇవ్వబడుతుంది. ఇందులో అంతరిక్ష విజ్ఞానం, ఉపగ్రహాల నిర్మాణం, రాకెట్ల పని విధానం, భౌతిక శాస్త్రం, రసాయన శాస్త్రం, గణిత శాస్త్రం వంటి అంశాలపై ప్రాయోగిక , సైద్ధాంతిక శిక్షణ అందిస్తారు. అలాగే ప్రయోగశాల సందర్శనలు, శాస్త్రవేత్తలతో ముఖాముఖి, వివిధ శాస్త్రీయ కార్యకలాపాలు నిర్వహిస్తారు. ఈ సంవత్సరం యువికా కార్యక్రమానికి ఎంపిక ప్రక్రియలో విద్యార్థుల ప్రతిభ, విద్యార్హతలు, సైన్స్‌పై ఆసక్తి, ఆన్‌లైన్ పరీక్షలో సాధించిన మార్కులు వంటి అంశాలను పరిగణలోకి తీసుకున్నారు. దరఖాస్తులు అధికారిక వెబ్‌సైట్ ద్వారా స్వీకరించబడగా, మెరిట్ ఆధారంగా విద్యార్థులను ఎంపిక చేశారు. విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవడం, ఐ ఎస్ ఆర్ ఓ లో జరుగుతున్న పరిశోధనలు, ప్రయోగాలను తెలుసుకోవడం, శాస్త్రవేత్తలతో ప్రత్యక్షంగా కలుసుకునే అవకాశం ఒక గ్రామీణ ప్రాంత విద్యార్థినికి దక్కడం ఎంతో ప్రశంసనీయమని వారు పేర్కొన్నారు. ఈ అవకాశం నిహారిక భవిష్యత్తులో శాస్త్రవేత్తగా లేదా ఇంజనీర్‌గా ఎదగడానికి ఒక ముఖ్యమైన మొదటి మెట్టుగా నిలుస్తుందని తెలిపారు. ఈ విజయంతో ఇతర విద్యార్థులకు కూడా ప్రేరణ లభిస్తుందని అన్నారు. భవిష్యత్తులో ఆమె మరింత ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు. ఈ విజయంతో గ్రామీణ విద్యార్థుల్లో శాస్త్రంపై ఆసక్తి పెరిగి, మరిన్ని అవకాశాలను అందిపుచ్చుకునే దిశగా ముందుకు సాగుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆశీస్ సాంగ్వాన్ తో పాటు జిల్లా సైన్స్ అధికారి శ్రీ సిద్ధ రామిరెడ్డి గైడ్ టీచర్ ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గూడూరు మండలం పిఏసిఎస్ కేంద్రం వద్ద తీవ్ర ఉద్రిక్తత

**-మొక్కజొన్న గోనెసంచుల కోసం, రైతులు ఎర్రటి ఎండ లో సైతం పడిగాపులు**

**-అసహనానికి లోనై పీఏసీఎస్. సిబ్బందిని నిర్బంధించిన రైతులు**

**గూడూరుమండల ప్రతినిధి ఏప్రిల్ 23. (తెలంగాణ పత్రిక)**





మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండలం లోని పిఎసిఎస్ కేంద్రం వద్ద, గురువారం రోజున తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. మొక్క జొన్న రైతులు అర్ధరాత్రి నుండి క్యూ లైన్ లలో నిలబడి ఎండకు ఎండుతున్నామని, అయిన మాకు గోనె సంచులు ఇస్తలేరంటూ రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంట పండించడం కోసం ఆనాడు యూరియా బస్తాల కోసం అరిగోసపడి ఎండకు, వానకు, గాలికి, అన్నింటికి తట్టుకొని ఆరుగాలం కష్టపడి పండించిన పంటను అమ్ముకోవడానికి వస్తే, మా పంటను కొనే దిక్కు లేదంటూ రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొనుగోలు వేగవంతం చేయాలని అధికారులకు ప్రతీ రోజు విన్నవించుకున్నామంటూ.. అయినా పట్టించుకోవడం లేదంటూ.. దున్నపోతు మీద వానపడ్డ చందంగా అధికారుల తీరు ఉందని రైతులు మండిపడ్డారు. నిద్ర మత్తును వీడి, ఇకనైన మేలుకొని మా మొక్కజొన్న లను వెంటనే కొనుగోలు చేయాలని తీవ్రమైన ఆగ్రహంతో, అధికారుల తీరుపై మండిపడుతూ రైతులు హెచ్చరిస్తున్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించి వారి ఆత్మహత్యలను ఆపాలి

**-ఏఐ ఎఫ్టీయూ న్యూ రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ మోడెం మల్లేశం**

**నర్సంపేట ఏప్రిల్ 23 తెలంగాణ పత్రిక**





ఆత్మహత్యాయత్నం చేసుకున్న డ్రైవర్ శంకర్ కు ప్రభుత్వమే వైద్య సదుపాయం అందించాలి. ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ గత రెండు రోజులుగా కార్మికులు సమ్మె చేయడం జరుగుచున్నది. రెండవ రోజు సమ్మె సందర్భంలో ఆర్టీసీ కార్మికుల సమ్మెను విచ్ఛిన్నం చేయటం కొరకు రాష్ట్ర ప్రభుత్వం టెంపర్ వరి డ్రైవర్లను తీసుకువచ్చి బస్సులు నడిపించడం జరుగుచున్నది. ఆర్టీసీ కార్మికుల సమ్మెను విచ్ఛిన్నం చేయడం కొరకు రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న తప్పుడు విధానాలను నిరసిస్తూ నర్సంపేట బస్ డిపోకు చెందిన ఆర్టీసీ డ్రైవర్ శంకర్ పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యకు పాల్పడగా నర్సంపేటలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఉండగా ఆర్టీసీ డ్రైవర్ శంకర్ పరిస్థితిని తెలుసుకోవడం కోసం నర్సంపేటలోని ప్రభుత్వ ఆస్పటల్ ని సందర్శించిన ఏఐఎఫ్టీయూ న్యూ రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ మోడం మల్లేశం. డ్రైవర్ శంకర్ పరిస్థితి సుమారుగా 60/ 70% కాలిపోయి విషమించటంతో హైదరాబాదు కు రిఫర్ చేసిన డాక్టర్లు. శంకర్ ని రాష్ట్ర ప్రభుత్వ బాధ్యతతో మెరుగైన వైద్య సౌకర్యం లు అందించాలని కోరుతున్నాము. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా ఆర్టీసీ కార్మికుల పరిస్థితి గమనించి వారి డిమాండ్స్ ను పరిష్కరించి ఆర్టీసీ కార్మికుల సమ్మెను విరమింపచేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. విప్లవాభివందనాలతో... కామ్రేడ్ మోడం మల్లేశం ఏఐఎఫ్ టి యు న్యూ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు.

# పేకాట స్థావరంపై పోలీసుల దాడి

ఇల్లంతకుంట ఏప్రిల్ 22 తెలంగాణ పత్రిక

ఇల్లంతకుంట మండల తల్లాళ్లపల్లి గ్రామ శివారులోని పొలం వద్ద పేకాట ఆడుతున్న స్థావరంపై పోలీసులు దాడి చేశారు. బుధవారం సాయంత్రం 5 గంటలకు సమాచారం మేరకు దాడి చేయగా నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ.19,700 నగదు, 5 మోటారు సైకిళ్లు, 5 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. మరో నలుగురు వ్యక్తులు ఘటనా స్థలం నుంచి పరారయ్యారు. పారిపోయిన వారితో సహా మొత్తం 8 మందిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై సిరిసిల్ల అశోక్ తెలిపారు.

# దళిత మహిళపై దాడి, యువకుడిపై అట్రాసిటీ కేసు

ఇల్లంతకుంట ఏప్రిల్ 23 తెలంగాణ పత్రిక

దళిత మహిళను దూషించి దాడి చేసిన వ్యక్తిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదైనట్లు ఎస్సై సిరిసిల్ల అశోక్ తెలిపారు.మంగళవారం రాత్రి 9 గంటల సమయంలో వంతడుపుల గ్రామంలో తెనుగువానిపల్లికి చెందిన కీసరి దీపక్ అనే వ్యక్తి మద్యం అప్పు ఇవ్వలేదని అలుక దేవదాసును బూతులు తిడుతూ నెట్టి, బనియన్ చింపేశాడు. అనంతరం ఫిర్యాదుదారు అలుక మౌనిక కిరాణా దుకాణం వద్దకు బీరు సీసాతో వెళ్లి సిగరెట్ అప్పు ఇవ్వలేదని మౌనికను, ఆమె భర్త అరవింద్‌ను నెట్టివేసి కులం పేరుతో దూషిస్తూ చేతితో కొట్టినట్లు ఫిర్యాదు అందింది.దీంతో నిందితుడు కీసరి దీపక్‌పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అశోక్ వెల్లడించారు

# పిడుగు పడి యువ రైతు మృతి

-వడ్ల కుప్ప చెసే క్రమములో పడిన పిడుగు

హవేలిఘన్‌పూర్ మండల ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 23 ఏప్రిల్



అకస్మికముగ వాతవరణములో మార్పులు వర్షం పడే సూచనలు కనపడడముతో అరాబోసిన దాన్యం కుప్ప చెసే క్రమములో పడిన పిడుగు వల్ల ఒక యువరైతు మరణం చెంధిన సంగటన హవేలిఘన్‌పూర్ మండలంలోని బురుగుపల్లి లో జరిగింది. బురుగుపల్లి గ్రామానికి చెంధిన చింతల శ్రీనివాస్ అనే వ్యక్తి మృతి చెందాడు.బురుగుపల్లి వాడి గ్రామాల మధ్యలో పెట్రోల్ పంప్ దగ్గర ఈ సంగటన జరిగింది.మృతినికి భార్య ఇద్దరు పిల్లలున్నరు.శ్రీనివాస్ మృతికి సర్పంచ్ సాయిలూ సంతపం వ్యక్తము చెసారు.ప్రభుత్వ పరంగా మృతుని కుటుంబాన్ని అధుకోవలని కోరారు.

# అచ్చంపేట్‌లో ఇందిరమ్మ గృహాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే లక్ష్మీ కాంతారావు

కామారెడ్డి, ఏప్రిల్ 23,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం లోనినిజాంసాగర్ మండలంలోని అచ్చంపేట్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద లబ్ధిదారుడు ఎర్రోళ్ల సాయిలు ఇంటి గృహప్రవేశం కార్యక్రమంలో ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున్ లు పాల్గొని నూతన గృహాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# చెరువులో మహిళ మృతదేహం లభ్యం

-మానసిక అనారోగ్యంతో గల్లంతైన మల్లవ్వగా గుర్తింపు

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 23, తెలంగాణ పత్రిక



రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్పల్లి మండలం కొరెం గ్రామానికి చెందిన రొమాల మల్లవ్వ w/o బక్కయ్య వయస్సు 70 సంవత్సరాలు, కొంతకాలంగా మెంటల్ ఇల్నెస్‌తో బాధపడుతూ తేదీ 20.04.2026న సుమారు 12:00 గంటల సమయంలో ఇంటి నుండి వెళ్లి తిరిగి రాలేదని ఆమె కుమారుడు రొమాల శరవాండు పోలీసులకు కంప్లైంట్ ఇచ్చారు. దీనిపై కేసు నమోదు చేసి పోలీసులు ఇన్వెస్టిగేషన్ కొనసాగిస్తున్నారు. గురువారం ఉదయం 6 గంటల సమయంలో కొరెం చెరువు పరిధిలో ఒక డెడ్ బాడీ కనిపించగా, పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించగా అది గల్లంతైన రొమాల మల్లవ్వదేనని ఐడెంటిఫై చేశారు.ఆమె మెంటల్ కండిషన్ సరిగా లేక చెరువులో పడి మరణించి ఉండవచ్చని ఆమె కుమారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగుతున్నట్లు బోయినపల్లి ఎస్ఐ రమాకాంత్ తెలిపారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు క్షమాపణ చెప్పాలి

-కామారెడ్డి మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్

కామారెడ్డి, ఏప్రిల్ 23, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కాళేశ్వరం ప్రాజెక్టుపై గత రెండేళ్లుగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న ఆరోపణలకు హైకోర్టు తీర్పు చెంపపెట్టు లాంటిదని ఆయన వెంటనే రైతాంగానికి బహిరంగ క్షమాపణ చెప్పి ముక్కు నేలకు రాయాలని కామారెడ్డి మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం కామారెడ్డి లోని తన నివాసంలో గంప గోవర్ధన్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 94 వేల కోట్ల రూపాయలు ఖర్చయిన కాళేశ్వరం ప్రాజెక్టులో లక్ష కోట్ల కుంభకోణం జరిగిందంటూ సీఎం తప్పుడు ప్రచారం చేశారని విమర్శించారు. జస్టిస్ గోస్ట్ కమిషన్ కాదు అది పిసిసి ఏర్పాటు చేసిన కమిషన్ అనే దేవా చేశారు రెండేళ్ల క్రితమే కాళేశ్వరం ప్రాజెక్టుకు మరమ్మతులు చేపడితే రైతాంగ శీ ఎంతో సంతోషించే వారని అన్నారు కేవలం రాజకీయ కక్షతోనే కేసీఆర్ పై తప్పుడు ఆరోపణలు చేశారని హైకోర్టు తీర్పు స్పష్టం చేసిందని ఆయన పేర్కొన్నారు.

# పాలేరులో ప్రజల ముంగిటకే 'ప్రజా దర్బార్'

ఏప్రిల్ 23 తెలంగాణ పత్రిక



ఈ నెల 25 నుంచి నిర్వహించేందుకు శ్రీకారం చుట్టిన మంత్రి పొంగులేటి ఒకే వేదికపైకి అధికార యంత్రాంగం.. క్షేత్రస్థాయిలోనే సమస్యలకు చెక్ పెట్టేలా వ్యూహం కార్యాలయాల చుట్టూ తిరిగే తిప్పలకు స్వస్తి ప్రభుత్వం అంటే ప్రజల కోసం.. ప్రజల వద్దకే పాలన" అనే ఇందిరమ్మ రాజ్యపు ఆశయాన్ని నిజం చేస్తూ పాలేరు నియోజకవర్గంలో సరికొత్త ప్రజా పాలన శకానికి తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి శ్రీకారం చుట్టారు. సామాన్యులు తమ చిన్న చిన్న సమస్యల కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ కాళ్లు అరిగేలా తిరిగే పని లేకుండా, అధికారులందరినీ ప్రజల ముంగిట నిలబెట్టేలా క్షేత్రస్థాయిలో 'ప్రజా దర్బార్' కార్యక్రమాన్ని రూపొందించారు. ఈ ప్రజా దర్బార్‌లో జిల్లా కలెక్టర్ మొదలుకొని నియోజకవర్గంలోని అన్ని శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు ఒకే వేదికపైకి రానున్నారు. రెవెన్యూ, భూ సమస్యలు, ఇందిరమ్మ ఇళ్ల విజ్ఞప్తులు, కొత్త రేషన్ కార్డులు, స్థానిక మౌలిక సదుపాయాల వరకు. ఏ రకమైన సమస్యకైనా తక్షణ పరిష్కారమే ధ్యేయంగా మంత్రి ఈ వేదికను తీర్చిదిద్దారు. ప్రతి ఫిర్యాదును స్వయంగా పర్యవేక్షించేలా ఒక ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయడం విశేషం. ఈ నెల 25వ తేదీ శనివారం రెండు ప్రధాన కేంద్రాల్లో ఈ కార్యక్రమం నిర్వహించనున్నారు.
నేలకొండపల్లి మండలం రాయిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉదయం 8:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు తొలి దర్బార్ జరుగుతుంది. ఈ కేంద్రానికి రాయిగూడెం, అజయ్‌తండా, చెరువుమాదారం, మంగాపురం తండా, అప్పలనరసింహపురం, బుద్ధారం, కట్టుకాచారం, కొంగర, రాజారాంపేట, భైరవునిపల్లి గ్రామ పంచాయతీల ప్రజలు తమ సమస్యలతో హాజరుకావచ్చు. మధ్యాహ్నం 3:30 నుండి తిరుమలాయపాలెం మండలం సుబ్లేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్నం 3:30 గంటల నుండి రాత్రి 7:30 వరకు రెండో వేదిక సిద్ధమైంది. ఈ కేంద్రానికి సుబ్లేడు, లక్ష్మీదేవిపల్లి తండా, రఘునాధపాలెం, హస్నాబాద్, ఇస్లావత్ తండా, మహమ్మదాపురం, మేకల తండా, మేడిదపల్లి, చంద్రు తండా, జోగులపాడు, పాతర్లపాడు, గోల్ తండా, జల్లెపల్లి గ్రామ పంచాయతీల ప్రజలు తరలిరానున్నారు. తన నియోజకవర్గంలో ఏ ఒక్క పౌరుడు సమస్యల పరిష్కారం కోసం కార్యాలయాల చుట్టూ రోజుల తరబడి తిరగకూడదనే ఆకాంక్షతోనే ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టాను" అని మంత్రి పొంగులేటి పేర్కొన్నారు. అధికారులందరూ పూర్తి సమాచారంతో క్షేత్రస్థాయికి రావాలని ఆయన ఇప్పటికే ఆదేశాలు జారీ చేశారు. మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి, తుంబూరు దయాకర్ రెడ్డి.

# చిన్నారులని ఆశీర్వదించిన భూక్యా సురేష్ నాయక్

ఏప్రిల్ 23 తెలంగాణ పత్రిక

ఖమ్మం జిల్లా ఏదులాపురం మున్సిపాలిటీ 29 వ వార్డు కి చెందిన వెంపటి వెంకటేశ్వర్లు అశ్విని దంపతుల కుమార్తె నాగ కావ్య శ్రీ మరియు కుమారుడు నాగ చైతన్య ల పుష్పాలంకరణ మరియు పంచకట్టు వేడుక PVR ఫంక్షన్ హాల్ నందు ఘనం గా జరగగా ఈ వేడుకకు హాజరు అయి చిన్నారులు ఇద్దరిని నిండు నూరేళ్లు అష్టైశ్వర్య ఆయురారోగ్యాలతో ఉండాలని దీవించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్. ఈ కార్యక్రమం లో వారితో పాటు మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు గణపారపు మధు, నాగయ్య, నాగటి నరేష్, భద్రా చారీ తదితరులు పాల్గొన్నారు



# వైశ్యకుల దైవం వాసవి మాత జయంతి రాష్ట్ర పండుగగా జరపాలి

-వాసవి అనుబంధ సంస్థలు మరియు కిరాణా వర్తక సంఘం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలభిషేకం

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 23 ఏప్రిల్



వైశ్యకుల దైవం వాసవి మాత జయంతి రాష్ట్ర పండుగగా జరపాలి అని ప్రభుత్వము నుండి అదేశాలు వెలువడిన నేపధ్యంలో వాసవి అనుబంధ సంస్థలు మరియు కిరాణా వర్తక సంఘం హర్షం వ్యక్తము చెసాయి. వాసవి వైశ్య అనుబంధ సంస్థల భాద్యుల ఆధ్వర్యంలో మెదక్ పట్టణం లో గల అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలభిషేకం చెసారు.వాసవి వైశ్య అనుబంధ సంస్థల భాద్యులూ మట్లాడుతు ఈ నెల 26 వ తేది ఆధివారం రోజున ప్రభుత్వము తరపున జరపబోయే వాసవి మాత జయంతి కి వైశ్య సమాజం పెద్ద ఎత్తున పాల్గోనలని పిలుపునిచ్చారు.ఇట్టి కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మ్యాడమ్ బాలకృష్ణ మెదక్ పట్టణ మున్సిపల్ కౌన్సిలర్లు అరుణర్తి వెంకటరమణ, తొడుపునూరి శివరామకృష్ణ, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీ రాగి అశోక్ మరియు వైశ్య సంఘం బాధ్యులు గంగా లక్ష్మీపతి, కొత్త లక్ష్మీపతి, కొండ శ్రీనివాస్, పురంవేంకట నారాయణ, ముక్క నాగేష్, సిద్ధం శెట్టి సుమన్, తొడుపునూరి శ్రవణ్,శివ ఆంజనేయులు, మహిళా బాధ్యులు రాగి వనజ, కొత్త పద్మ, షిర్నాశారద, కొత్త సుమన, వారణాశి సౌమ్య, సిద్ధంశెట్టి సంతోషి, స్నేహ, స్వాతి తదితరులూ పాల్గొన్నారు.

# ప్రతి ఉద్యోగికి బదిలీ తప్పనిసరి

-ఎస్సై ని సన్మానించిన టిఆర్ఎస్ శ్రేణులు.




నల్లబెల్లి ఏప్రిల్ 23 తెలంగాణ పత్రిక

కర్తవ్య నిర్వహణలో ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి ఒక చోటు నుండి మరొక చోటికి బదిలి తప్పనిసరి అని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బానోతు సారంగపాణి పేర్కొన్నారు. నల్లబెల్లి పోలీస్ స్టేషన్లో ఎస్సైగా విధులు నిర్వర్తిస్తున్న వి గోవర్ధన్ బదిలిపై మరోచోటికి వెళుతుండగా ఆయనను బిఆర్ఎస్ శ్రేణులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం సారంగపాణి మాట్లాడుతూ మండలంలోని రాజకీయాలకు అతీతంగా కర్తవ్య నిర్వహణ దేహంగా ప్రజలందరినీ కలుపుకొని అనేక సమస్యల పరిష్కారం వైపు అవగాహన కల్పించి అందరికీ గుర్తుండి పోయేలా ఎస్సై గోవర్ధన్ సార్ మెదలడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఊడుగుల ప్రవీణ్ గౌడ్ చెట్టుపల్లి మురళీధర్. కొత్తపెల్లి కోటిలింగా చారి. గుమ్మడి వేణు. మామిండ్ల మోహన్ రెడ్డి. కస్తూరి రవీందర్. మచ్చిక రవీందర్. పల్నాటి మూర్తి. తదితరు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### ప్రతిభ రత్న అవార్డుకు కామారెడ్డికి చెందినడాక్టర్ బాలు ఎంపిక

-నేదురవీంద్రభారతిలో అవార్డు ప్రధానం
-రక్తదానంలో చేస్తున్న సేవలను గుర్తింపుగా

కామారెడ్డి, ఏప్రిల్ 23, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతి నిధి)



కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు ప్రతిభా రత్న టాలెంట్ అవార్డు 2026 కు ఎంపిక ఇవ్వడం జరిగింది. ఈ అవార్డును హ్యూమన్ రైట్స్ పబ్లిక్ ప్రొటెక్షన్ సర్వీస్ జాతీయ కమిటీ ఎంపిక చేయడం జరిగింది. ఈ అవార్డును శుక్రవారం రోజున హైదరాబాదులోని రవీంద్ర భారతిలో అందుకోవడం జరుగుతుంది. ఈ అవార్డుకు ఎంపిక చేసిన హ్యూమన్ రైట్స్ పబ్లిక్ ప్రొటెక్షన్ సర్వీస్ నేషనల్ చైర్మన్ కొంపల్లి సత్యనారాయణ, నేషనల్ ఇన్ చార్జ్ బీరెల్లి చంద్రశేఖర్ గుప్తా,ఐవిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ నీల శ్రీధర్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ 2007 లో కామారెడ్డి రక్తదాతల సమూహాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ఇప్పటివరకు 350కు పైగా రక్తదాన శిబిరాలను,26 వేల యూనిట్ల పైగా రక్తాన్ని,తల సేమియా బాధిత చిన్నారులకు ఆరు వేల యూనిట్లకు పైగా రక్తాన్ని అందజేసి ప్రాణాలను కాపాడడం జరిగిందని అన్నారు.ఆపదలో ఉన్నవారికి సకాలంలో రక్తాన్ని అందజేయడానికి ఎల్లవేళలా కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు.

# 'జబర్దస్త్'కు రీఎంట్రీ ఇచ్చిన నాగబాబు.. మళ్లీ మొదలైన సందడి!

ఏప్రిల్ 23 తెలంగాణ పత్రిక




ఒకప్పుడు తెలుగు టెలివిజన్‌లో టాప్ రేటింగ్స్‌తో దూసుకెళ్లిన ప్రముఖ కామెడీ షో 'జబర్దస్త్', గత కొంతకాలంగా తన ప్రభావాన్ని కోల్పోయింది. పడిపోయిన రేటింగ్స్‌తో వెనుకబడిన ఈ షోకు మళ్లీ పునర్వైభవం తీసుకొచ్చేందుకు నిర్వాహకులు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇందులో భాగంగా షోకు మొదటి నుంచి పెద్ద దిక్కుగా ఉన్న ప్రముఖ నటుడు నాగబాబును తిరిగి జడ్జ్‌గా తీసుకువచ్చారు. నాగబాబు రాకతో షోలో కొత్త ఉత్సాహం కనిపిస్తోంది. "ఈ కుర్చీ ఎప్పటికీ మీదే సార్" అంటూ యాంకర్ రష్మీ ఆయనకు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా నాగబాబు మాట్లాడుతూ.. తాను షోలో లేకపోయినా ఎప్పుడూ దాని గురించే ఆలోచించేవాడినని, ఎవరైనా తప్పు చేస్తే సెట్‌కు వచ్చి మందలించాలనిపించేదని అన్నారు. ఆయన మాటలు ఈ షో పై తనకున్న అనుబంధాన్ని తెలియజేశాయి. నాగబాబు నవ్వులు టీమ్‌లో కొత్త ఎనర్జీ నింపుతున్నాయని కమెడియన్లు చెబుతున్నారు. ప్రస్తుతం షోలో కొత్త కమెడియన్లు ఎక్కువగా ఉండగా, ఈ అంశాన్ని కూడా స్కిట్లలో సరదాగా ప్రస్తావిస్తున్నారు. మరోవైపు బుల్లెట్ భాస్కర్ స్కిట్‌లో "నేను ఏమైనా ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ అయ్యానా?" అంటూ వేసిన పొలిటికల్ సెటైర్ కూడా బాగా పేలింది. దీంతో భవిష్యత్తులో ఇలాంటివి మరిన్ని ఉండొచ్చని ప్రేక్షకులు అంచనా వేస్తున్నారు. నాగబాబు తన పాత టీమ్‌ను, ముఖ్యంగా చమ్మక్ చంద్ర వంటి వారిని మళ్లీ వెనక్కి తీసుకొస్తారా అనే దానిపై ఊహాగానాలు మొదలయ్యాయి. ఈ మార్పులతో జబర్దస్త్ మళ్లీ తన పాత స్థానాన్ని దక్కించుకుంటుందో లేదో చూడాలి.

## నేనేమైనా ప్రియాంక చోప్రానా? వయసులో చిన్నవాడిని పెళ్లి చేసుకోవడానికి: రాఖీ సావంత్



ఏప్రిల్ 23 తెలంగాణ పత్రిక

బాలీవుడ్ ఫైర్ బ్రాండ్ రాఖీ సావంత్ రెండు పెళ్లిళ్లు పెటాకులు అయిన సంగతి తెలిసిందే. తాజాగా రాఖీ సావంత్ ఒక ఇంటర్వ్యూలో తన మూడో పెళ్లి గురించి మాట్లాడుతూ బాలీవుడ్ స్టార్ ప్రియాంక చోప్రాపై సెటైర్లు వేసింది. తన కంటే వయసులో చాలా చిన్నవాడైన నిక్ జోనాస్‌ను ప్రియాంక పెళ్లి చేసుకోవడాన్ని ఉద్దేశించి రాఖీ వ్యంగ్యంగా స్పందించింది. "నా వెంట 16, 17 ఏళ్ల కుర్రాళ్లు పడుతుంటారు. కానీ నాకు అలాంటి వారు నచ్చరు. ఒక కుర్రాడిని బుట్టలో వేసుకొని పెళ్లి చేసుకోవడానికి నేనేమీ ప్రియాంక చోప్రాని కాదు. నా వయసు వారినే నేను ఇష్టపడతాను" అంటూ ఆమె చేసిన కామెంట్స్ ఇప్పుడు దుమారం రేపుతున్నాయి. ప్రియాంక చోప్రా తన వ్యక్తిగత జీవితంలో సంతోషంగా ఉన్నప్పటికీ, ఆమెను ఇలాంటి వివాదంలోకి లాగడంపై ప్రియాంక ఫ్యాన్స్ రాఖీపై తీవ్రస్థాయిలో మండిపడుతున్నారు.

## ప్రపంచ వేదికపై 'వారణాసి'.. మెక్సికోలో తొలి గ్లోబల్ ఈవెంట్!

ఏప్రిల్ 23 తెలంగాణ పత్రిక



ప్రపంచవ్యాప్తంగా సినీ అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్న పాన్-వరల్డ్ చిత్రం 'వారణాసి' తన అంతర్జాతీయ ప్రచారానికి శ్రీకారం చుట్టింది. ఈ సినిమా తొలి గ్లోబల్ ప్రజెంటేషన్ కోసం మెక్సికో వేదిక కానుంది. అక్కడ జరగనున్న ప్రతిష్ఠాత్మక CCXP 2026 ఈవెంట్‌లో 'వారణాసి' కోసం ఒక ప్రత్యేక ప్యానెల్‌ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంతో సినిమా అంతర్జాతీయ ప్రమోషన్లు అధికారికంగా ప్రారంభం కానున్నాయి. ఈ వేడుకలో చిత్ర బృందంతో పాటు దర్శకుడు రాజమౌళి కూడా పాల్గొంటారని సమాచారం. ఈ సందర్భంగా సినిమాకు సంబంధించిన ఎక్స్‌క్లూజివ్ 'బిహైండ్‌ది సీన్స్' (బీటీఎస్) వీడియోలను ప్రదర్శించనున్నారు. అలాగే, సినిమా మేకింగ్ విశేషాలను చిత్ర యూనిట్ అక్కడి ప్రేక్షకులతో పంచుకోనుంది. ప్రజెంటేషన్ పూర్తయిన తర్వాత చిత్ర బృందం ఆడియన్స్‌తో నేరుగా ముచ్చటించనుండటం ఈ కార్యక్రమానికి ప్రధాన ఆకర్షణగా నిలవనుంది. భారతీయ సంస్కృతి, పురాణాల ఆధారంగా తెరకెక్కుతున్న ఈ సినిమాపై ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ ప్రత్యేక ఈవెంట్ ద్వారా గ్లోబల్ ఆడియన్స్‌కు భారతీయ కథను కొత్తగా పరిచయం చేసేందుకు చిత్ర బృందం సిద్ధమైంది.

# జూబ్లీహిల్స్‌లో రూ.80 కోట్ల భవంతి.. గృహప్రవేశానికి అల్లు అర్జున్ ఏర్పాట్లు

ఏప్రిల్ 23 తెలంగాణ పత్రిక



'పుష్ప 2' సినిమాతో భారీ విజయాన్ని అందుకున్న ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, వ్యక్తిగతంగానూ, వృత్తిపరంగానూ ఫుల్ జోష్‌లో ఉన్నారు. తాజాగా ఆయన హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్‌లో సుమారు రూ.80 కోట్ల విలువైన ఒక విలాసవంతమైన భవంతిని నిర్మించుకున్నారు. త్వరలోనే తన కుటుంబంతో కలిసి ఈ కొత్త ఇంట్లోకి అడుగుపెట్టేందుకు సిద్ధమవుతున్నారు. దాదాపు 4,000 చదరపు గజాల విస్తీర్ణంలో నిర్మించిన ఈ గ్రాండ్ హౌస్‌లోకి అల్లు అర్జున్ తన భార్య స్నేహారెడ్డి, పిల్లలు అయాన్, అర్హ, ఇతర కుటుంబసభ్యులతో కలిసి మారనున్నారు. ఈ ఏడాదిలోనే వైభవంగా గృహప్రవేశ వేడుకను నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నట్టు సమాచారం. ఇదిలా ఉంటే.. తన పాన్ ఇండియా ప్రాజెక్టుల కోసం అల్లు అర్జున్ ముంబైలోనూ తన బేస్ ఏర్పాటు చేసుకుంటున్నారు. అక్కడి జుహు తారా రోడ్‌లో నెలకి రూ.16 లక్షల అద్దెతో ఒక అపార్ట్‌మెంట్‌ను తాత్కాలికంగా తీసుకున్నట్టు తెలుస్తోంది. ఇక సినిమాల విషయానికొస్తే, అల్లు అర్జున్ వరుసగా భారీ ప్రాజెక్టులను లైన్‌లో పెట్టారు. ప్రముఖ దర్శకుడు అట్లీ దర్శకత్వంలో 'రాకా' అనే సినిమాలో నటించనున్నారు. ఈ చిత్రంలో బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపికా పదుకొణెతో ఆయన తొలిసారి స్క్రీన్ షేర్ చేసుకోనుండటం విశేషం. అల్లు అర్జున్ పుట్టినరోజు సందర్భంగా ఈ సినిమా టైటిల్‌తో పాటు ఫస్ట్ లుక్‌ను విడుదల చేశారు. గుండుతో, రగ్గడ్ లుక్‌లో, ముఖానికి తోడేలు పంజా అడ్డుగా ఉన్న పోస్టర్ ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంది. ఈ ప్రాజెక్టుతో పాటు సంచలన దర్శకుడు లోకేశ్ కనగరాజ్‌తో 'AA23' అనే వర్కింగ్ టైటిల్‌తో మరో సినిమా చేస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. వీటన్నింటితో పాటు తన కెరీర్‌లోనే మైలురాయిగా నిలిచిన 'పుష్ప' ఫ్రాంచైజీలో మూడో భాగం 'పుష్ప 3'లో కూడా నటించనున్నట్టు ధ్రువీకరించారు. మొత్తంగా వ్యక్తిగత జీవితంలో కొత్త ఇంటి ఆనందం, కెరీర్‌లో వరుస పాన్ ఇండియా ప్రాజెక్టులతో అల్లు అర్జున్ ఫుల్ స్వింగ్‌లో ఉన్నారు.

# ఎమ్మెస్ రాజు దర్శకత్వంలో 'అగధ'... మరో కీలక పాత్ర పరిచయం

ఏప్రిల్ 23 తెలంగాణ పత్రిక




ప్రముఖ నిర్మాత, దర్శకుడు ఎమ్మెస్ రాజు డైరెక్షన్ లో పాన్ ఇండియా స్థాయిలో రూపొందుతోన్న మిస్టికల్ డివైన్ థ్రిల్లర్ 'అగధ'. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో తెరకెక్కుతున్న ఈ సినిమా నుంచి తాజాగా మరో కీలక పాత్రను పరిచయం చేశారు. ఇందులో 'సింహ' అనే ముఖ్య పాత్రలో నటుడు శ్రవణ్ రెడ్డి నటిస్తుండగా, ఆయన ఫస్ట్ లుక్ పోస్టర్‌ను చిత్ర బృందం విడుదల చేసింది. ఈ పోస్టర్‌లో శ్రవణ్ రెడ్డి చీకటి నడుమ చేతిలో కాగడా పట్టుకుని ఇంటెన్స్ లుక్‌తో కనిపిస్తున్నారు. అతని చుట్టూ ఉన్న వాతావరణం, చూపుల్లోని తీవ్రత చూస్తుంటే.. రహస్యాన్ని ఛేదించే ప్రమాదకరమైన ప్రయాణంలో ఉన్న వ్యక్తిగా అతని పాత్ర ఉండబోతుందని స్పష్టమవుతోంది. గతంలో ఎమ్మెస్ రాజు తన 'డర్టీ హరి' చిత్రంతో శ్రవణ్ రెడ్డిని తెలుగు తెరకు పరిచయం చేసిన సంగతి తెలిసిందే. శ్రీ ఆదివరాహ ప్రొడక్షన్స్ పతాకంపై కాశీ విశాలాక్షి బలుసు నిర్మిస్తున్న ఈ చిత్రంలో 'మహాదేవి' పాత్రలో కామాక్షి భాస్కర్ల నటిస్తున్నారు. ఇప్పటికే ఆమె పాత్రకు సంబంధించిన లుక్‌కు మంచి స్పందన వచ్చింది. 85 రోజుల షూటింగ్, భారీ సెట్ వర్క్, 45 నిమిషాల నిడివి గల వీఎఫ్ఎక్స్‌తో 'అగధ' ప్రేక్షకులకు ఒక ప్రత్యేకమైన అనుభూతిని ఇస్తుందని దర్శకుడు ఎమ్మెస్ రాజు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ఈ చిత్రం పోస్ట్ ప్రొడక్షన్ పనులను జరుపుకుంటోంది.

# హీరోగా సత్య.. నవ్వులే నవ్వులు పంచేలా 'జెట్లీ' ట్రైలర్!

ఏప్రిల్ 23 తెలంగాణ పత్రిక




స్టార్ కమెడియన్‌గా టాలీవుడ్‌లో తనదైన ముద్ర వేసిన సత్య, ఇప్పుడు హీరోగా ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఆయన ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'జెట్లీ'. రితేశ్ రానా దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా ట్రైలర్‌ను తాజాగా విడుదల చేశారు. పూర్తిస్థాయి కామెడీ ఎంటర్‌టైనర్‌గా రూపొందిన ఈ ట్రైలర్, చూసిన వారిని కడుపుబ్బా నవ్విస్తోంది. ట్రైలర్ ఆద్యంతం సత్య తనదైన కామెడీ టైమింగ్‌తో ఆకట్టుకున్నారు. ఇప్పటికే విడుదలైన టీజర్లు, పోస్టర్లు సినిమాపై ఆసక్తిని పెంచగా, ఇప్పుడు ట్రైలర్‌తో అంచనాలు మరింత పెరిగాయి. ఈ సినిమాలో 2024 మిస్ యూనివర్స్ ఇండియా టైటిల్ విజేత రియా సింఘా హీరోయిన్‌గా నటించడం ఒక ప్రత్యేక ఆకర్షణ. ప్రముఖ నటులు వెన్నెల కిశోర్, వైవా హర్ష, అజయ్ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ సమర్పణలో క్లాప్ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ సినిమాకు కాల భైరవ సంగీతాన్ని అందించారు. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న 'జెట్లీ' చిత్రం మే 1న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో సందడి చేయనుంది.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143